నేడే ప్రారంభం
గాంధీ భవన్—హైదరాబాదులో
జాదూ సామ్రాట్
ఓ. పి. అగర్‌వాల్ గారి
ఇంద్రజాలమహేంద్రజాల ప్రదర్శనలు
శ్రీ కె. వి. కేశవులు
మంత్ర జాంత్రలూమ్సు & టెక్స్‌ట్రాల్స్ ముఖ్యలక్షిగా
శ్రీ గోరాశాస్త్రిగారు పాల్గొంటారు.
ప్రతి దినము ఒక ఆట సాయంత్రం 6—30 గంటలకు
రేట్లు :— రూ. 15/— 10/— 5/— 3/—

హైదరాబాదు ఎడిషన్
ఉదయం *
హైదరాబాదు
శనివారం
17-5-1975
THE ANDHRA PATRIKA
Regd. H/ HD-231

304500

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION

సంపుటం : 62
సంచిక : 45
పుటలు : 6
వెల : 25 పైసలు

1898 నుండి ప్రసిద్ధి గాంచిన
పండిత్
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100 జి.ఎన్ రోడ్ మదరాసు-17

ఒరిస్సా నుంచి 50 మెగావాట్ల విద్యుత్ సరఫరా ప్రారంభం

మరొక 60 మెగావాట్లసప్లైకి అంగీకారం: ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 16 : ఆంధ్ర ప్రదేశ్‌కు ఒరిస్సా ప్రభుత్వం 50 మెగావాట్ల విద్యుత్తును సరఫరాచేయడం ప్రారంభించింది.

రాష్ట్రంలో విద్యుత్ కొరత తీవ్రంగా వున్నందువలన ఆంధ్రప్రదేశ్ చేసిన అభ్యర్థనను అనుసరించి ఒరిస్సా ఈ ఏర్పాటు చేసింది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, మరొక 600 మెగావాట్ల విద్యుత్ కూడా సరఫరా చేయమని ఒరిస్సాను మళ్లీ కోరామని అన్నారు. అప్పటికి పరిస్థితి కొంత సంతృప్తికరంగా మెరుగు కావచ్చునని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

అదనపు 60 మెగావాట్లకుకూడా ఒరిస్సా ఒప్పుకున్నట్లేనని, అయితే ధర విషయం వారు ప్రస్తావించగా, దానిని ఏదో విధంగా పరిష్కరించుకొనవచ్చునని, అదలా వుంచి సరఫరా ముందు ప్రారంభించమనీ, రాష్ట్ర ప్రభుత్వం కోరినదని ముఖ్యమంత్రి అన్నారు.

ఒరిస్సా ప్రభుత్వం యూనిట్‌కు 14 పైసల ధర ఇవ్వమని ఆంధ్రను కోరుతున్నది. ఆంధ్ర ప్రదేశ్‌కు లోగడ ఒకటి రెండు సార్లు యూనిట్‌కు ఏడు పైసల చొప్పున ఒరిస్సా విద్యుత్‌ను ఇచ్చినదనీ, ఆ ధరనే ఈ మారుకూడా ఇవ్వగలమని రాష్ట్ర విద్యున్మండలి చెప్పినటు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రికి నదిని పెట్టినట్లు, ముఖ్యమంత్రి తెలియజేశారు. ఆయన ఏ ధర నిర్ణయిస్తే ఆ ధర చెల్లిస్తామని శ్రీ వెంగళరావు విలేఖరులతో అన్నారు.

ఏమయినా ఇందులో తగాదా ఏమీ వుండబోదనీ, ఒరిస్సానుంచి ఆ 60 మెగావాట్ల విద్యుత్ కూడా వస్తుందని ఆయన ఆశిస్తున్నారు.

సూపర్ థర్మల్ స్టేషన్లను పెటాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే పక్షంలో ఆంధ్ర ప్రదేశ్‌కు తప్పనిసరిగా ఒక కేంద్రం వస్తుందని ముఖ్యమంత్రి గట్టి విశ్వాసంతో వున్నారు. ఆంధ్రప్రదేశ్ పుష్కలంగా బొగ్గు నిల్వలుగల రాష్ట్రం గనుక ఈ రాష్ట్రాన్ని విస్మరించి, వేరు రాష్ట్రంలో ఈ కేంద్రాన్ని నెలకొల్పితే అయ్యే అధిక ఖర్చు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర కోర్కెను లోసిచేయదని ఆయన అభిప్రాయ పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ఈ విషయంలో అప్రమత్తంగానే వున్నదని శ్రీ వెంగళరావు విలేఖరులతో అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల సవరణ కమీషనరు సమర్పించిన నివేదికపై రాబోయే మంత్రివర్గ సమావేశంలో పరిశీలన జరిపి, నిర్ణయం తీసుకొనగలమని ఆయన పేర్కొన్నారు.

రెవిన్యూబోర్డుస్థానే ప్రత్యామ్నాయ వ్యవస్థను సూచించడానికి నియమింపబడిన అధికారి శ్రీ కైవార్ తమ నివేదికను శీఘ్రంగా చేసుకుపోతున్నారనీ, మూడు నెలల్లో తన నివేదికను ప్రభుత్వానికి ఇస్తారనీ శ్రీ వెంగళరావు చెప్పారు.



సికిందరాబాద్—బెల్లంపల్లి మైక్రోగేజ్ సంబంధానికి రైల్వేబోర్డు సభ్యుడు శ్రీ జి. పి. వారియర్ గురువారంనాడు ప్రారంభోత్సవం జరిపిన దృశ్యం. (పక్కనున్నవారు ద. మ. రైల్వే జనరల్ మేనేజరు శ్రీ కె. ఎస్. రాజన్.)

సికిందరాబాదు నుంచి వెంకటా/ది ఎక్స్‌ప్రెస్

సికిందరాబాదు, మే 16 : ఈ నెల 19వ తేదీన ప్రారంభించబోయే వెంకట్రాది ఎక్స్‌ప్రెస్‌తో తిరుపతి నుంచి వంద కిలోమీటర్ల దూరంలోనున్న ప్రాంతాలకు రైలు, లోడ్డు తిరుగు ప్రయాణపు టిక్కెట్లు ఇవ్వబడతాయని దక్షిణమధ్య రైల్వేవారు ఒక ప్రకటన ద్వారా తెలియ జేస్తున్నారు. తిరుపతి (తూర్పు) గాని రేణిగుంట నుంచి గాని ఈ సౌకర్యం పొంద వచ్చునని ఈ ప్రకటనలో వుంది. తిరుపతి నుంచి తిరుమలకు పెద్దవారికి రు. 1—95 చొప్పున పిల్లలకు ఒక రూపాయి చొప్పున వేరుగా సర్చార్జీలు చేస్తారు. తిరుమల అప్టు ఏజన్సీ నుంచి రైలు, లోడ్డు, సింగిల్ జర్నీకి సంబంధించిన టిక్కెట్లు కూడా లభిస్తాయి.

ధరలు తిరిగి పెరుగుతున్నందుకు ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యం ఆందోళన

న్యూఢిల్లీ, మే 16: తగ్గుముఖం పట్టిన ధరలు గత మూడు నాలుగు వారాలలో తిరిగి పెరుగుట ప్రారంభమైందనీ, ఇది చాల ఆందోళనకరమైన విషయమనీ ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అన్నారు. 'ఈ పరిస్థితికి గల కారణాలను వెంటనే కనుక్కోవలసివుంది' అని. ధరలు ఆదాయాల విధానంపై జరిగిన జాతీయ సదస్సులో ఆర్థికమంత్రి అన్నారు. 'ఎక్కడైనా అసత్యం చూపామా, తప్పు చేశామా అని మీరు పరిశీలించి చూపాలి' అని ఆయన అన్నారు.

సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి శ్రీ అహ్మద్ తగు ఆదాయాల విధానాన్నీ, అందు కనుగుణమైన సమర్థమైన ధరల విధానాన్నీ రూపొందించాలని ఉద్ఘాటించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం తమ ప్రసంగంలో అసలు వేతనాల స్థితిని మెరుగుపరచకుండా జీతాలు పెంచుతూపోతే ద్రవ్యోల్బణం అధికం కాగలదనీ, ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి సరియైన వేతన విధానం ముఖ్యమనీ అన్నారు.

పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ ప్రసంగిస్తూ, ఉత్పత్తినీ, ఉత్పత్తి స్థాయినీ పెంచటానికీ, ఉత్పత్తి ధర తగ్గించి ఆలాభం వినియోగదారు కందేట్లు చూడటానికి ప్రభుత్వం, పరిశ్రమలు, కార్మిక సంఘాలూ కలిసికట్టుగా నిర్మాణాత్మకంగా కృషి చేయాలని అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం యువాళ పంజాబ్, హర్యానా, ఢిల్లీ, వాణిజ్య పారిశ్రామికమండలి 70 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రస్తుత ధరల స్థాయిలో ఎక్కువ పెట్టుబడి పెట్టవలసిందిగా ప్రోత్సహించబడుతున్న కొత్త పరిశ్రమల రాబడిపై ఆధారపడకుండా చూడటానికి తగు ధరల విధానాలను నిర్ణయించవలసివుందనీ, ఈ విషయంలో ప్రభుత్వం త్వరలో నిర్ణయాలు తీసుకోవలదనీ అన్నారు.

కాపీలు పట్టుకున్న కారణంగా పరీక్షల బహిష్కరణ

గద్వాల, మే 16 : స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా కాపీలు చేయకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినందు వల్ల విద్యార్థులు పరీక్షలు రాయలేక పోయారని, పరీక్షలు బహిష్కరించాలని తెలుస్తున్నది.

పరీక్షలు 12వ తేదీనుంచిజరగటమైనాయి. 288 విద్యార్థులు, 50 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. మొన్నటి అంతా పరీక్షలను బాగా నిర్వహించారు.

పరీక్ష ఏలూలో ఏడుగురు ఇన్విజిలేటర్లు కాంపౌండులో 20 మంది పోలీసులను చూసి విద్యార్థులు కాపీలు చెయ్యలేక పోయారు. విద్యార్థులు విద్యార్థినులు పరీక్ష హాలుకు వెళ్లేముందు అంగంగా పరీక్ష జరిపారు. ఉస్తుల్లు, బూట్లు, బెల్టులు, చెప్పులు, కింద, అరికాళ్లకు కట్టుకున్న కాయితాలు, పుస్తకాలు ఎవ్వో బయటపడ్డాయి. ఈ కాయితాలు కొన్ని సందర్భాల్లో నిండాయి. విద్యార్థులు పంటపొలాలకు, పిలలకు కాపీలు రాయుటకు పద్ధతులు.

13వ తేదీన పరీక్షల నిర్వహణపై నిరసన తెలిపారు. ఏడుగురు వూరేగింపులు జరిపారు. ఊర ప్రముఖులు కొందరు కలుగజేసుకుని 14వ తేదీనుండి యథాతథంగా పరీక్షలు జరిగేట్టు చేశారు.

సిక్కిమ్ ప్రథమ గవర్నరుగా శ్రీ బి. బి. లాల్ పదవీస్వీకారం

గాంగ్‌టక్, మే 16 : సిక్కిమ్ ప్రథమ గవర్నర్‌గా శ్రీ బి. బి. లాల్ నేడిక్కడ రాజభవన్‌లో పదవీ స్వీకారం చేశారు.

అత్యంతాడంబరంగా జరిగిన యీ పదవీ స్వీకారోత్సవంలో రాజ్యాంగ రీత్యా భారత యూనియన్‌లో సిక్కిమ్ పూర్తిగా విలీనమైనట్లయింది.

సిక్కిమ్ భారత యూనియన్‌లో రాజ్యాంగ 36వ సవరణ బిల్లుపై నిన్న ఆమోదముద్ర పడిన తరువాత రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ప్రధాన న్యాయమూర్తి శ్రీ కృష్ణ పవర్ పదవీ స్వీకారంచేశారు.

చరిత్రాత్మకమైన యీ పదవీ స్వీకారోత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ కాజిలెండుప్ తో శేషిబెట్ మంత్రులు, సిక్కిమ్ పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు హాజరయ్యారు.

సిక్కిమ్ భారత్‌లో ఒక రాష్ట్రంగా ఏర్పడటంతో చోగ్యాల్ పదవి రద్దయిపోయింది. ఈశాన్య రాష్ట్రం (సిక్కిమ్) 350 సంవత్సరాల పూర్వాధీన వ్యవస్థకు పూర్తిగా స్వస్తిపలికి భారత సాంఘిక, ఆర్థిక, రాజకీయ జీవన ప్రవంతిలో చేరింది. ఆ రకంగా తన రెండువేల అక్షరాల జవాళాలో గొప్ప శకంలో అడుగిడింది.

శ్రీ లాల్ యింతవరకు ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. నేటి ఉదయం గవర్నర్‌గా పదవీ స్వీకారంచేయడానికిముందు, తన గౌరవార్థం రాజభవన్ లాన్స్‌లో జరిగిన "గౌరవ విందాన్ని" ఆయన పర్యవేక్షించారు.

గవర్నరు 11—30 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ కాజిలెండుప్ దోర్జీతేత, ఆయన మంత్రివర్గ సహచరులచేత పదవీ స్వీకారం చేయించారు.

సిక్కిమ్ అసెంబ్లీ సభ్యులుకూడా ప్రమాణ స్వీకారం చేశారు.

రాజకీయ కార్యాలయాన్ని నిన్న మూసివేయగానే నిన్న యిక్కడి ,,ఇండియాహౌస్"ను రాజభవన్‌గా మార్చారు. సిక్కిమ్‌లో ఆఖరి భారత రాజకీయాధికారిగా పనిచేసిన శ్రీ గుర్బచన్‌సింగ్ నిన్ననే గాంగ్‌టక్ నుండి బయలు దేరారు.

రాజభవన్ 6000 అడుగుల ఎత్తున, పినమినజాడే ఆకుపచ్చని కొండల మధ్యన వుంది. రాజభవన్‌నుండి చూస్తే, సిక్కిమ్ ప్రజలకు అది పవిత్రమైన కాంచన గంగ దృశ్యం మనోహ్లాదకరంగా వుంటుంది.

కూరగాయల మార్కెట్టుకోసం వరంగల్లులో నిరాహార దీక్షలు

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, మే 16 : వోల్డ్ టిట్ బజారులో లార్జి మాల్‌జీ కాంపౌండును కూరగాయల మార్కెట్టుగా నిర్మించాలని గత మునిసిపల్ కమిటీ ఒక తీర్మానం చేసింది. ఈ తీర్మానంపై సత్వర చర్యలు తీసుకోవలని మాజీ మునిసిపల్ కౌన్సిలర్‌లు శ్రీయుతులు ఎం. నిరాస్వామి, ఎం. యాదగిరి నిరాహార దీక్ష జరుపడానికి నిర్ణయించారు.

జిల్లా స్వాతంత్ర్యయోధుల సంఘం కార్యదర్శి శ్రీ బి. రంగనాయకులు, బి. శ్రీహరి గౌడ్, మరో ముగ్గురుకూడా ఈ నిరాహార దీక్షలో పాల్గొంటున్నారు.

నిరాహార దీక్షలు స్టేషన్ రోడ్డులో వున్న కూరగాయల మార్కెట్టు మండువ ఈ రోజు ప్రొద్దుటనుంచి ఆరంభిస్తున్నారు. లార్జి మాల్‌జీ మార్కెట్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకునేంతవరకు ఈ నిరాహార తులు ఎం. నిరాస్వామి, ఎం. యాదగిరి నిరాహార దీక్ష జరుపడానికి నిర్ణయించారు.

పట్టణ అభివృద్ధి సంఘం తరపున కళ్యాణరణ సంఘం పీఠంపై ఈ నిరాహార దీక్షలు జరుగుతున్నాయి.

మావో పద్ధతి విప్లవం: జయప్రకాశ్ పిలుపు

బెంగుళూరు, మే 16: చైనాలో మావో సేటుంగ్ ప్రారంభించిన ఉద్యమం పద్ధతిలోనే భారతీలో కూడా విద్య, సాంస్కృతిక విప్లవం ఒకదానిని ప్రారంభించాలని శ్రీ జయప్రకాష్ నారాయణ్ యువాళ పిలుపునిచ్చారు.

గాంధిభవన్‌లో ఏర్పాటు చేయబడినవిద్యార్థుల యువజనుల సమావేశం ఒకదానిలో ప్రసంగిస్తూ శ్రీ జె. పి. విద్యార్థులు ప్రజా నీకాన్ని చైతన్యవంతం చేసే నిమిత్తంగ్రామ సీమలకు కదలాలని, యింటుకు పిలుగా దేశంలోని అన్ని కళాశాలలూ ఒకటి రెండేళ్లపాటు మూసి వేయాలని అన్నారు. ప్రజల విద్యావంతం చేయటానికి ఒక పాఠ్యక్రమాన్ని రూపొందించాలనీ, అందులో సాంస్కృతిక విప్లవాన్ని కూడ ఒక విషయంగా చేర్చాలనీ ఆయన సూచించారు. విద్యాసాంస్కృతిక విప్లవాలు రెండూ ఒకేసారి జరుగవచ్చునని కూడ ఆయన అన్నారు.

వూరేగింపుల వల్లా, తీర్మానాలవల్లా ప్రయోజనం లేదనీ, మనం కోరేసంస్కరణలను ప్రభుత్వంచే అమలు చేయించటానికి 'మరి కొంత' అవసరమనీ అంటూ శ్రీ జె. పి. విద్యార్థుల నుద్దేశించి 'మీరు కార్యసాధనకు సిద్ధమవుతుంటే, అందుకు మీరు సిద్ధంగా వుండాలి'అని అన్నారు.

మహారాష్ట్ర గజిటెడ్ ఆఫీసర్లు 11 మంది సస్పెన్షన్

బొంబాయి, మే 16: మహారాష్ట్ర ప్రభుత్వ జిల్లాపరిషదుద్యోగుల సమ్మెను పురస్కరించుకుని ఆదివారంనాడు బంధనకు గురైన మరో ఎనిమిది మంది ఒకటి, రెండు తరగతుల అధికారులను ప్రభుత్వం తాత్కాలికంగా ఉద్యోగాలనుంచి తొలగించింది. నుండటిసారి నిన్న ముగ్గురు సచివాలయం అధికారులను ఇలాగే తాత్కాలికంగా తొలగించడం జరిగింది. దీంతో ఇలా క్రమశిక్షణ చర్యకు గురైనవారి సంఖ్య 11 అయింది.

నేడు క్రమశిక్షణ చర్యకు గురైనవని నుది మంది ధూలియా, కొలాబా, సతారా, నాసిక్, కొల్హాపూర్ జిల్లాలకు చెందినవారు.

వీరంతా విధేయులైన ఉద్యోగులు పనికి రాకుండాను, పట్టుకు వారిని వెళ్లిపోవలసింది అని కోరుతున్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. డి. సాథే తెలియ చేశారు.

తాయ్ రాయబారి ఉపసంహారం !

బాంకక్, మే 16: తాయి సార్వభౌమాధికారాన్ని అమెరికా ఉల్లంఘించిందని తాయి ప్రధాని శ్రీ కుక్రిట్ ప్రమోజ్ నేడు ఆరోపించారు. ఇందుకు నిరసనగా అమెరికాలో తను రాయబారిని వెనక్కు పిలిపిస్తున్నానని, అమెరికాలో గల ఒప్పందాన్నిరద్దుచేసి వుపసంహరించుకుంటున్నట్లు తెలియ చేశారు.

అమెరికన్ మెరైన్ మృతి: 13 మంది గల్లంతు

వాషింగ్టన్, మే 16: మాయా గుయిజను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు అమెరికా జరిపిన సైనిక చర్యలో ఒక మెరైన్ మరణించాడు. మరో 13 మంది అంతు తెలియకుండా పోయారు. లక్ష్యశాఖవారు ఈ సంగతి నేడు తెలియ చేశారు.

మార్కెట్ యార్డుల అభివృద్ధికి బృహత్పథకం

కర్నూలు, మే16: రాష్ట్రంలో మార్కెట్ సెగర్, పోచంపాడు కమాండ్ ప్రాంతాలలో యార్డుల అభివృద్ధికి కేంద్రం ద్వారా ప్రణాళికాబద్ధ పద్ధతి నుండి ఆర్థిక సహాయాన్ని సంపాదించడానికి బృహత్పథకం ఒకటి రచించబడిందని ఆంధ్రప్రదేశ్ మార్కెటింగు శాఖమంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ నిన్న ఇక్కడ కర్నూలు వ్యవసాయ విపణీసంఘం కొరకు నిర్మించే రూపాయల బర్రులో నిర్మింపబడిన కార్యాలయ భవనాన్ని ఆవిష్కరిస్తూ తెల్పారు. కేంద్ర ప్రభుత్వం నాగార్జున సాగర్, పోచంపాడు కమాండ్ ప్రాంతాలలో మార్కెట్ యార్డులపై ఎంతో ధనాన్ని వెచ్చించిందని, కాని వెనుకబడిన ప్రాంతంలో వున్న కర్నూలు, కడప జిల్లా, రాజోలీబండ మళ్లింపు పథకం క్రిందకు వచ్చే మార్కెట్ యార్డులకు ఇదే విధమైన సాకర్యాలను విస్తరించకపోవడం పోయినీయకుని మంత్రి అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా కేంద్రాన్ని కోరినట్లు, ఆయన తెలియ జేశారు.

రైతులకు తమ పంటలకు మంచి ధర రానప్పుడు వాటిని నిల్వచేయడానికి ఉద్దేశింపబడిన గిడ్డంగి సంస్థ ఆ కార్యానికి ఉపయోగింప బడటంలేదనీ, నామ మాత్రపు అద్దె తీసుకుని వారిక ఆపార సంస్థకు ధాన్యం నిల్వచేసే సెట్టడానికి, వ్యవసాయశాఖకు ఎరువులు నిల్వచేసే సెట్టడానికి ఉపయోగిపడుతున్నదని, ఇది శోచనీయమైన పరిస్థితి మంత్రి సమర్థించారు. గిడ్డంగి సంస్థ గిడ్డంగులను మార్కెట్ యార్డు ఆవరణలోనే నిర్మించాల్సి ఉన్నదని ఆయన సూచించారు. రైతులకు ప్రయోజనకరమైన రెండవ పద్ధతిని ప్రవేశపెట్టినందుకు ఆయన కర్నూలు మార్కెట్ యార్డును మెచ్చుకున్నారు. ఈ పద్ధతి రాష్ట్రంలో అనుసంధింప బడాలని, కర్నాటక రాష్ట్రంలో ఈ పద్ధతి అమలుచేయబడుతున్నదని, దానిని గురించి తెలుసుకోవడానికి ఒక బృందం అక్కడికి పంపబడింది, ఈ బృందం నిచ్చే వెలకట్టా నివేదికను సమర్పిస్తుందని మంత్రి తెల్పారు. రెవిన్యూ అధికారులతో సంప్రదించుకు జరిపి కర్నూలు మార్కెట్ యార్డును ఆనుకునిఉన్న నేలను కొని మార్కెట్ యార్డును విస్తరించాలని మంత్రి సూచించారు. నిర్ణయాలు అత్యాశకు పోకుండా న్యాయమైన లాభాలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతుల పంటలపై తీసుకునే లాభాలకు న్యాయమైన పరిమితి ఉండాలని ఆయన అన్నారు. రాయలసీమ అభివృద్ధి సంఘాధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మార్కెట్ యార్డు ఆవరణలో రు. 46000ల ఖర్చుతో నిర్మింపబడిన కొత్త గిడ్డంగిని ఆవిష్కరిస్తూ ప్రసంగ పాంకు సహకారంనుండి ఆంధ్రప్రదేశ్‌లో అయిదుగురు, నీటి వనరుల సద్వినియోగానికి అధిక్రమించుకుంటున్న ముప్పై కోట్ల రూపాయలతో రాయలసీమ అభివృద్ధి సంఘానికి రమారమి ఇరవయ్యో రూపాయలు ఇవ్వాలని తాను ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు చెప్పారు. రాయలసీమ

(మిగతా 5వ పేజీలో)

భారత్‌కు అరబ్ ఎమిరేట్లనుంచి 10 లక్షల టన్నుల నూనె

మదరాసు, మే 16: యునైటెడ్ అరబ్ ఎమిరేట్లు భారత్‌కు వర్తమాన సంవత్సరంలో 10 లక్షల టన్నుల ముడి చమురు సరఫరా చేస్తుందని ఆదేశం కార్బన్ సరల్ (శ్రీహిర్జా అల్‌సయిద్ నేడు ఇక్కడ పత్రికల వాళికి తెలియ చేశారు.

తమదేశంలో భారత దేశ సహకారంతో తక్కువ సిమెంటు, ఎరువుల కర్మాగారాలనే కొత్తవి ఈ యేడే ప్రారంభం కాగలదని ఆయన అన్నారు.

దగ్గరలో ఉన్న ఒక గ్రామ పాఠశాలకు రు. 5 లక్షలు విరాళం ఇచ్చారు.

న్యూయార్క్ మార్కెట్

న్యూయార్క్, మే 16 —

కాపెనింగు	4 80
క్లోజింగు	46.00

కాపీలు పట్టుకున్న కారణంగా పరీక్షల బహిష్కరణ

విద్యార్థులు విద్యార్థినులు పరీక్ష హాలుకు వెళ్లేముందు అంగంగా పరీక్ష జరిపారు. ఉస్తుల్లు, బూట్లు, బెల్టులు, చెప్పులు, కింద, అరికాళ్లకు కట్టుకున్న కాయితాలు, పుస్తకాలు ఎవ్వో బయటపడ్డాయి. ఈ కాయితాలు కొన్ని సందర్భాల్లో నిండాయి. విద్యార్థులు పంటపొలాలకు, పిలలకు కాపీలు రాయుకుని పట్టుకున్నారు.

13వ తేదీన పరీక్షల నిర్వహణపై నిరసన తెలిపారు. ఏడుగురు వూరేగింపులు జరిపారు. ఊర ప్రముఖులు కొందరు కలుగజేసుకుని 14వ తేదీనుండి యథాతథంగా పరీక్షలు జరిగేట్టు చేశారు.

కూరగాయల మార్కెట్టుకోసం వరంగల్లులో నిరాహార దీక్షలు

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, మే 16 : వోల్డ్ టిట్ బజారులో లార్జి మాల్‌జీ కాంపౌండును కూరగాయల మార్కెట్టుగా నిర్మించాలని గత మునిసిపల్ కమిటీ ఒక తీర్మానం చేసింది. ఈ తీర్మానంపై సత్వర చర్యలు తీసుకోవలని మాజీ మునిసిపల్ కవున్సిలర్‌లు శ్రీయుతులు ఎం. నిరాస్వామి, ఎం. యాదగిరి నిరాహార దీక్ష జరుపడానికి నిర్ణయించారు.

జిల్లా స్వాతంత్ర్యయోధుల సంఘం కార్యదర్శి శ్రీ బి. రంగనాయకులు, బి. శ్రీహరి గౌడ్, మరో ముగ్గురుకూడా ఈ నిరాహార దీక్షలో పాల్గొంటున్నారు.

నిరాహార దీక్షలు స్టేషన్ రోడ్డులో వున్న కూరగాయల మార్కెట్టు మండువ ఈ రోజు ప్రొద్దుటనుంచి ఆరంభిస్తున్నారు. లార్జి మాల్‌జీ మార్కెట్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకునేంతవరకు ఈ నిరాహార తులు ఎం. నిరాస్వామి, ఎం. యాదగిరి నిరాహార దీక్ష జరుపడానికి నిర్ణయించారు.

పట్టణ అభివృద్ధి సంఘం తరపున కళ్యాణరణ సంఘం పీఠంపై ఈ నిరాహార దీక్షలు జరుగుతున్నాయి.

మార్కెట్ యార్డుల అభివృద్ధికి బృహత్పథకం

రైతులకు తమ పంటలకు మంచి ధర రానప్పుడు వాటిని నిల్వచేయడానికి ఉద్దేశింపబడిన గిడ్డంగి సంస్థ ఆ కార్యానికి ఉపయోగింప బడటంలేదనీ, నామ మాత్రపు అద్దె తీసుకుని వారిక ఆపార సంస్థకు ధాన్యం నిల్వచేసే సెట్టడానికి, వ్యవసాయశాఖకు ఎరువులు నిల్వచేసే సెట్టడానికి ఉపయోగిపడుతున్నదని, ఇది శోచనీయమైన పరిస్థితి మంత్రి సమర్థించారు. గిడ్డంగి సంస్థ గిడ్డంగులను మార్కెట్ యార్డు ఆవరణలోనే నిర్మించాల్సి ఉన్నదని ఆయన సూచించారు. రైతులకు ప్రయోజనకరమైన రెండవ పద్ధతిని ప్రవేశపెట్టినందుకు ఆయన కర్నూలు మార్కెట్ యార్డును మెచ్చుకున్నారు. ఈ పద్ధతి రాష్ట్రంలో అనుసంధింప బడాలని, కర్నాటక రాష్ట్రంలో ఈ పద్ధతి అమలుచేయబడుతున్నదని, దానిని గురించి తెలుసుకోవడానికి ఒక బృందం అక్కడికి పంపబడింది, ఈ బృందం నిచ్చే వెలకట్టా నివేదికను సమర్పిస్తుందని మంత్రి తెల్పారు. రెవిన్యూ అధికారులతో సంప్రదించుకు జరిపి కర్నూలు మార్కెట్ యార్డును ఆనుకునిఉన్న నేలను కొని మార్కెట్ యార్డును విస్తరించాలని మంత్రి సూచించారు. నిర్ణయాలు అత్యాశకు పోకుండా న్యాయమైన లాభాలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతుల పంటలపై తీసుకునే లాభాలకు న్యాయమైన పరిమితి ఉండాలని ఆయన అన్నారు. రాయలసీమ అభివృద్ధి సంఘాధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మార్కెట్ యార్డు ఆవరణలో రు. 46000ల ఖర్చుతో నిర్మింపబడిన కొత్త గిడ్డంగిని ఆవిష్కరిస్తూ ప్రసంగ పాంకు సహకారంనుండి ఆంధ్రప్రదేశ్‌లో అయిదుగురు, నీటి వనరుల సద్వినియోగానికి అధిక్రమించుకుంటున్న ముప్పై కోట్ల రూపాయలతో రాయలసీమ అభివృద్ధి సంఘానికి రమారమి ఇరవయ్యో రూపాయలు ఇవ్వాలని తాను ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు చెప్పారు. రాయలసీమ

(మిగతా 5వ పేజీలో)

భారత్‌కు అరబ్ ఎమిరేట్లనుంచి 10 లక్షల టన్నుల నూనె

మదరాసు, మే 16: యునైటెడ్ అరబ్ ఎమిరేట్లు భారత్‌కు వర్తమాన సంవత్సరంలో 10 లక్షల టన్నుల ముడి చమురు సరఫరా చేస్తుందని ఆదేశం కార్బన్ సరల్ (శ్రీహిర్జా అల్‌సయిద్ నేడు ఇక్కడ పత్రికల వాళికి తెలియ చేశారు.

తమదేశంలో భారత దేశ సహకారంతో తక్కువ సిమెంటు, ఎరువుల కర్మాగారాలనే కొత్తవి ఈ యేడే ప్రారంభం కాగలదని ఆయన అన్నారు.

దగ్గరలో ఉన్న ఒక గ్రామ పాఠశాలకు రు. 5 లక్షలు విరాళం ఇచ్చారు.

ఆంధ్ర-తెలంగాణ జూనియర్ లెక్చరర్ల సంఘాల విలీనం

హైదరాబాదు, మే 16: ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఉపాధ్యాయుల ఆంధ్ర, తెలంగాణా సంఘాలను రెండింటినీ విలీనం చేసి రాష్ట్ర మంతటికి ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం (ఆంధ్రప్రదేశ్) అనే ఒకే సంఘాన్ని స్థాపించాలని ఆయా సంఘాల ప్రతినిధులు నేడిక్కడ తీర్మానించారు.

శ్రీ పి. నరసింహమూర్తి అధ్యక్షుడుగా పదిహేను మంది సభ్యులతో ఒక అడ్‌హాక్ సంఘం ఏర్పడింది. జూలైలో ఎన్నికలు జరిగే వరకు ఈ తాత్కాలిక సంఘం పనిచేస్తుందని ఆంధ్ర, తెలంగాణా సంఘాల అధ్యక్షులు శ్రీ టి. లోకేశ్వరరావు, శ్రీ పి. నరసింహమూర్తి ఒక పత్రికా ప్రకటనలో చెప్పారు.

శ్రీ నరసింహమూర్తి లోబాటు శ్రీయుతులు కె. రఘుపతిరావు, డి. మనోహరరావు, యం. వెంకటేశ్వరరావుగారలు కూడా అధ్యక్షవర్గంగా వ్యవహరిస్తారు.

శ్రీయుతులు టి. లోకేశ్వరరావు, యస్. హనుమంతరెడ్డి, నై. వి. చౌదరి, యస్. యస్. ప్రసాద్, నై. రామిరెడ్డి, సి. సైదా గోపాలకృష్ణ, కె. లింగయ్య, బి. కిషన్‌రావు, సోమచంద్రరావు, లక్ష్మీనారాయణ, యం. రవిప్రకాష్ అడ్‌హాక్ సంఘ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్

విజయవాడ, మే 16 : విజయవాడ మండి, నూపురాలు వెళ్లే కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు, దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజరు శ్రీ కె. ఎస్. రాజన్ ఈ రోజు మధ్యాహ్నం ఇక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ప్రారంభోత్సవానికి హాజరైన వారికి విజయవాడ డివిజను సూపరింటెండెంటు శ్రీ ఎం. ఏ. వెంకయ్య స్వాగతమిచ్చారు.

విమానయానాలపై భారత్ పాక్ చర్చల 'సత్తనడక'

న్యూఢిల్లీ, మే 16: పాక్—భారత్ ప్రతినిధి వర్గాల మధ్య రెండు రోజులుగా చర్చలు జరిగినా ఒకదేశం మీదుగా మరోదేశం విమానాలు ప్రయాణించేందుకు ఉభయదేశాల మధ్య విమ

ఇందిరాగాంధి జూలాజికల్ పార్కు విశాఖపట్నం.

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన ఎండు మరియు పచ్చి పశువుల మేత సప్లయి చేయుట కొరకు విశాఖపట్నం ఇందిరాగాంధి జూలాజికల్ పార్కు క్యూరేటరువారిచే సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి

క్రమ సంఖ్య	వివరములు	పరిమాణము
I	ఎన్ ఎస్ ఎస్ పశువుల మేత లేక తదితర స్టైనస్టాండర్డు రకములు	1000 కెజి. నెలకు
II	ఎండుమేత	
	ఎ) తమగవప్పలు	60 కెజి నెలకు
	బి) జొన్నలు	20 కెజి ,,
	సి) గంటెలు	20 కెజి ,,
	డి) బియ్యం	40 కెజి ,,
	ఇ) సెనరప్పు	3 కెజి ,,
	ఎఫ్) ముసిరిపప్పు	3 కెజి ,,
	జి) వేరుశనగపిండిపప్పు	50 కెజి ,,
	హెచ్) ఆవాలు	1 కెజి ,,
	ఐ) కొర్రలు	1 కెజి ,,
	జె) కోళ్ళమేత	1 కెజి ,,
III	పచ్చిమేత	
	ఎ) గొడ్డుమాంసము	41 కెజి రోజుకు
	బి) చేలు	రు. 2 ,,
	సి) తియ్య దుంపలు	2 కెజి ,,
	డి) తోటకూర	రు. 2 ,,

టెండర్లు పెట్టదలచుకొన్నవారు స్టైనుదహరించిన మూడు రకములకు ప్రత్యేకముగా ఈ దిగువ నుదహరించబడిన రీతిలో డిపాజిట్లు సొమ్ము చలానాకట్టి సదరు చలానాను టెండరు ఫారములో జతపరచి సంపవలెను. నిర్దేశింపబడిన సొమ్ముకు చలానాలు జతపరచబడని టెండరులు ఆమోదింపబడవు.

టెండరులు నిర్ణీత ఫారములలోమాత్రమే పంపవలయును టెండరు షెడ్యూలు నిబంధనలు వివరములు రు. 5—16 (అమ్మకపు పన్నుతో కలపి ఇది వాపసు యివ్వబడదు) చెల్లించి, జిలా పారెస్టాఫీసరువారి ఆఫీసులో యున్న ఇందిరాగాంధి జూలాజికల్ పార్కు క్యూరేటరువారి ఆఫీసునుండి స్వయముగా పొందవచ్చును

టెండరులు స్వీకరించుటకు దగిన దినము: 24.5.75 12 మధ్యాహ్నం

టెండరులు తెరువబడు తేదీ, స్థలము: 24.5.75 (సా. 3 గంటలు)

జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయములో యున్న ఇందిరాగాంధి జూలాజికల్ పార్కు క్యూరేటరువారిచే తెరువబడును.

(సం) టి. రామకృష్ణ,
క్యూరేటరు,
ఇందిరాగాంధి జూలాజికల్ పార్కు,
విశాఖపట్నం.

నెల్లూరు జిల్లా పరిషత్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము–పంచాయతీరాజ్ శాఖ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కార్యాలయము, జిల్లాపరిషత్—నెల్లూరు.

టెండరు నోటీసు నెం. 4/75-76 తేది 5-5-75

ఈ క్రింద నుదహరించిన పనికి అనుభవము గల రిజిస్టర్డు కంట్రాక్టరులనుండి సీలువేసిన టెండరులు 30—5—75 సాయంత్రము 4 గంటల వరకు తీసుకోవడమగును. అదే రోజున వారివేగాని, లేక వారి అనుమతి పొందిన వారివేగాని టెండరు తెరువడమగును. టెండరు షెడ్యూలు ఇతర షరతులు మొదలగునవి 15—5—75 నుండి 26—5—75 లోపుగా నిర్ణీత రుసుము చెల్లించి ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు ఫారము ఖరీదు. అమ్మకపు పన్ను	ప్రదేశ ధరావతు సొమ్ము	పనిపూర్తి చేయవలసిన కాలం	కాంట్రాక్టు విధము
1.	పొగ్గేరునదికి అడ్డముగా ఆత్మకూరు—అప్పారావుపాలెం రోడ్డు పైన కాజువే నిర్మించుట (కొరవ పని రెండవ పిలుపు) (ఆత్మకూరు తాలూకా)	రూ.పై. 10—00 0—30	రూ 2600	6 నెలలు	లంప్‌సమ్

(సం.) యం భాస్కరరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
జిల్లాపరిషత్, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
జి.బి. మెకానికల్ డివిజన్, ధవళేశ్వరం.

టెండరు నోటీసు No. 3/75—76 1199M. Dt. 2—5—75

టెండరు దాఖలు చేయవలసిన తేదీ — 31—5—75 సా. 4 గం. వరకు.
టెండరు తెరువబడు తేదీ — 31—5—75 సా. 4 గంటలు.

గోదావరి బ్యారేజి ప్రాజెక్టుకు క్రింద పేర్కొన్న అంబులెన్స్ వ్యాను సరఫరా చేయవలసినందువల్ల పేరు పొందిన కంపెనీలనుంచి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెంబరు	వివరము	ఖరీదు	ధరావతు సొమ్ము రూ.లలో	అమ్మకపు పన్నుతో సహా టెండర్ షెడ్యూలు ఖరీదు
1.	స్టాండర్డు ఫిట్టింగులతో పూర్తి అంబులెన్స్ వ్యాను బాడీతో సహా డీసెల్ ఇంజనులో అంబులెన్స్ వ్యాను సప్లై చేయుట.	1 నెంబరు	నిర్ణయించిన సొమ్ములో 2½ శాతం	రు. 5.25 పై

ఖాళీ టెండరు ఫారంలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జి. బి. మెకానికల్ డివిజన్ ధవళేశ్వరం 533125 తూర్పు గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారి కార్యాలయమునుండి అన్ని పని దినములలో 20.5.75 నుండి 26.5.75 వరకు పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు అందుకొనే ఆఖరుతేది 19—5—75. పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, జి. బి. ప్రాజెక్టు, ధవళేశ్వరం—533125 తూర్పు గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారి పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇన్నీసుపేట బ్రాంచి రాజమండ్రి, తూర్పుగోదావరిజిల్లా ఆంధ్రప్రదేశ్‌లో రు. 5—25 లు చెల్లించి డిమాండు డ్రాఫ్ట్‌ను పొందాలి. రు. 5—లు అదనపు మొత్తం చెల్లించి బ్యాంకు డ్రాఫ్ట్ పొందినప్పుడే టెండరు డాక్యుమెంటు పోస్టు ద్వారా సంపబడును. పోస్టు జురవాణాలో ఏవిధంగాపోయినా లేక ఆలస్యమైనా డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

టెండరు నిలువలో రు. 2½% సొమ్మును ధరావతు సొమ్ముగా డిమాండు డ్రాఫ్టు రూపంగా పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, గోదావరి బ్యారేజి ప్రాజెక్టు, ధవళేశ్వరంవారి పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్నీసుపేట బ్రాంచి, రాజమండ్రిలో చెల్లించవలెను.

(సం) పి. వాగేంద్రరావు. 1/5,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.
జి. బి. మెకానికల్ డివిజన్, ధవళేశ్వరం.

ధవళేశ్వరం
తేదీ: 30—4—75.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ — సూపరింటెండింగ్ ఇంజనీరు—పి.డబ్ల్యు.డి., టి.బి.పి.హెచ్.ఎల్.పి. సర్కిల్, అనంతపూర్ వారి కార్యాలయము.

టెండరు నోటీసు నం. 1747 M. తేది 3—5—1975

ఈ క్రింద వివరించిన పనులకు ఆయా పనికి యెదురుగా తెలుపబడిన కేటగిరీలయందు (జి. ఒ. ఎం. ఎస్. నెం: 1077/—10—7—1967 ప్రకారం రిజిస్టరైనట్టి కంట్రాక్టరు నుండి 24—6—75 తేదీనాడు ఇండియన్ స్టాండర్డు కాలమానము ప్రకారము మధ్యాహ్నము 3 గంటలకు ఒక్కొక్క పనికి విడివిడిగా లంప్‌సమ్: ఫారమునందు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి., టి. బి. పి., హెచ్ ఎల్ పి, సర్కిల్, అనంతపూరువారిచే, సీలువేసిన టెండర్లు, అందుకొనబడును.

క్రమ సంఖ్య 1	పని వివరము 2	ధరావతు సొమ్ము. 3	టెండరు షెడ్యూల్ ఖరీదు అమ్మకపు పన్నుతో 4	క్రింద పేర్కొనబడిన పనులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. టెండరు షెడ్యూలు ఖరీదు 5	టెండరు షెడ్యూళ్ళు అందుకొనుటకు ఆఖరు తేది 6	షెడ్యూళ్ళు యెప్పటివరకు చేయబడును 7	పని పూర్తి చేయవలసిన కాలము 8	టెండర్లు పెట్టుటకు కంట్రాక్టర్ల కర్హత 9
1	కడపజిల్లా జమ్మలమడుగు తాలూకా మైలవరం (గ్రామం) వద్ద మైలవరం డాం ఎడమవైపు రాతి కట్టడపు డాం నిర్మాణం (నాన్‌స్పిల్‌లోపే సి. హెచ్ 740 84 యం. నుండి 842 74 యం. వరకు.)	రు. 43,000	రు. 104.25	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. మైలవరం డాం డివిజను మైలవరం డాం స్థలం జమ్మలమడుగుతాలూకా కడపజిల్లా.	31.5.75	10.6.75 నుండి 20.6.75	12 నెలలు	I
2	కి.మీ 52 800 నుండి 4.860 కిలో మీటర్ల వరకు గూటి సర్ బ్రాంచి కాలవ (తవ్వకం (మిగిలిన పని)	20,500	52.13	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి. డబ్ల్యు.డి. గుంతకల్ బ్రాంచి కెనాల్ డివిజను, గుంతకల్, అనంతపూర్ జిల్లా.	31.5.75	10.6.75 నుండి 20.6.75	6 నెలలు	I & II

2 టెండరుకు లేక వారి అనుమతిపొందినవారు హాజరై ఉండగా టెండరు 24—6—75వ తేదీన సా. 3—15 గంటలకు తెరువబడును.

3. పైన తెలిపిన గడువులో సూపరింటెండింగ్ ఇంజనీర్, టి. బి. పి. హెచ్. ఎల్. పి. సర్కిల్, అనంతపూర్‌వారి కార్యాలయమునకు దరఖాస్తు చేయగా రాగల నిర్ణీత ఫారంలతో టెండర్లను దాఖలు చేయవలెను.

4. టెండరు షెడ్యూళ్ల ఖరీదును — 882 — పి. డబ్ల్యు. డి. రెవిన్యూ సెక్షన్ క్రింద రాబడి లేక డిమాండ్ డ్రాఫ్టుగా కాలం నెం—5 కు ఎదురుగా వ్రాసి యున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. వారికి చెల్లించి, ఆ చలాను రశీదును టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తుకు జతపరచి సంపవలెను.

5. టెండరు డాక్యుమెంటు ఖరీదును ఎట్టి పరిస్థితులలోను తిరిగి వాపసు ఇవ్వబడదు.

6. టెండరరు తమ దరఖాస్తులో కోరి, టెండరు షెడ్యూలు ఖరీదు క్రింద రు. 5 (రూపాయలు అయిదు మాత్రం) పోస్టలు ఖర్చులు క్రింద అదనంగా చెల్లించి ఉండని యెడల టెండర డాక్యుమెంటు పోస్టులో పంపబడవు. టెండరు షెడ్యూలు పోస్టులో పంపినప్పుడు జరిగే ఆలస్యానికి సదస్యులకు ఈ క్రింది సంతకందారు బాధ్యులు కారు. పోస్టు ఖర్చులు టెండరువత్రం ఖరీదులో చేరి పంపవలెను.

7. "రెవిన్యూ డిపాజిట్టు" అనే బాతా క్రింద ప్రభుత్వ ఖజానాలో ధరావతు చెల్లించి, ఆ చలానును టెండర్లతో జతపరచవలెను. కాలం—5 లో గల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. పేర ఒక డిమాండు డ్రాఫ్టును గూడా టెండరర్లు జతపరచవచ్చును.

8. టెండర్లను వివిధమైన కారణములు తెలుపక పూర్తిగా లేక పాక్షికంగా తిరస్కరించే అధికారం సూపరింటెండింగ్ ఇంజనీరుకు గలదు.

9. గవర్నమెంట్ ఆర్డర్ ఎం. ఎస్. నెం. 1077, తేది 10—7—67 ప్రకారం కంట్రాక్టరుగా రిజిస్టరు చేయించుకొన్నట్లు సాక్ష్యమివ్వగల నకళ్లను టెండరు షెడ్యూళ్లకై పంపే దరఖాస్తుకు టెండర్లు జతపరచాలి.

(సం) ఏ. యం. కె. లోడి,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
టి. బి. పి., హెచ్. ఎల్. పి., సర్కిల్, అనంతపూర్.

ఆంధ్రప్రదేశ్,
3—5—75

కుటుంబనియంత్రణ: కార్డుల ద్వారా సహాయం

జయపూర్, మే 16: రాజస్థానులో కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలుచేయించుకునేవారు తమకు కలిగే రుగ్మతలను తొలగించుకోవడానికి సొమ్ముకార్డును ఉపయోగించుకో వచ్చును. —

కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకునే ప్రతిఒక్కరికి ఒకొక్క పొమ్ము కార్డు ఇవ్వబడుతుంది. దానిమీద కావల్సిన తపాలాబిళ్లలు అంటించబడి ఉంటాయి. కుటుంబనియంత్రణ విభాగంవారి చిరునామా వ్రాసిఉంటుంది. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్నాక ఎన్నైనా రుగ్మతలవస్తే ఆ విషయాన్ని కార్డుమీద వ్రాసి తెలియజేస్తే ఈ శస్త్ర చికిత్స చేయించుకున్న ఆతడు లేక ఆమె ఇంటికి వైద్య నిపుణులు వచ్చి రుగ్మతకు నయం చేస్తారు.

జమామ్‌పేటలో మరొక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

భద్రాచలం, మే 15: (ఏ. ఎస్. ఎస్.) ఇక్కడ జమామ్‌పేటలో మరొక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతూ బూర్గంపాడు పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశములో ఒక తీర్మానం చేశారు. రు. 30, 000, పదివేల రాబడి ఇవ్వడానికి గ్రామస్థులు అంగీకారాన్ని తెలియపర్చారు.

క్రిందిటి పథకంలో మిగిలిపోయిన పనులకుగాను ఒకలక్ష రూపాయలు సమితిశాంక్షను చేసింది. ఈ సంవత్సరం నీటి పారుదల కార్యక్రమాలకు మరొక రు. 23,500 శాంక్షను చేశారు

సమితి అధ్యక్షులు శ్రీ జె. సీతారామయ్య మాట్లాడుతూ కొండజాతి ప్రజల సంక్షేమ నిధినుంచి జిల్లాకలెక్టరు రు. 75,000 ఇవ్వారని, ఈ డబ్బుతో నీటి పథకాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు.

బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, మే 16

బంగారం తులం	655—00
వెండి 1 కిలోగ్రాం	1125—00
,, 10 గ్రాములు	11—50

నగరవార్తలు

జాతీయనిరసన దినం

హైదరాబాదు, మే 16: వేతనం స్తంభనకు వ్యతిరేకంగా పోరాటం సాగించేందుకు ఏర్పడిన జాతీయ ప్రచార సంఘం పిలుపు ననుసరించి నిన్న రాష్ట్రంలో కార్మికసంఘాలు నిరసనదినం పాటించాయి. పెరిగిన వేతనాల నిర్బంధ డిపాజిట్ సడ్డతిని, సమ్మె చేసినకైలు ఉద్యోగులపై ప్రభుత్వ కక్ష చర్యలను, అత్యవసర పరిస్థితిని కొనసాగించడాన్ని నిరసిస్తూ ఈ'దినం' జరిపారు.

ఉర్దూ కాంగ్రెసు

మాజీ మంత్రి శ్రీ కె. ప్రభాకర రెడ్డి అధ్యక్షుడుగా, ఉర్దూ భాషా అభివృద్ధికోసం 'ఆంధ్రప్రదేశ్ ఉర్దూ కాంగ్రెసు' అనేసంస ఇక్కడ ఏర్పాటయింది.

రామనామసంకీర్తనం

ఈనెల 7వతేది నుంచి వారం రోజుల పాటు సికిందరాబాదు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ అవధూతేంద్ర సరస్వతీస్వామి వారి సారధ్యంలో అఖండ రామనామ సంకీర్తన జరిగింది.

రాధాకృష్ణుల విగ్రహాల ప్రతిష్ఠాపన

సికిందరాబాదులోని శ్రీ రంగనాయకస్వామి దేవాలయంలో గత బుధవారం శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామి వారు శ్రీ రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ఠాపన జరిపారు. శ్రీమతి మాసెట్టి రంగనాయకమ్మ ధర్మనిధి ఏర్పాటు ఈ ఉత్సవం జరిగింది.

నాల్గవతరగతి ఉద్యోగుల భవనం

హైదరాబాదులో తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించమనీ, ఈ ఉద్యోగుల ఇతర సమస్యలను కూడా వెంటనే పరిష్కరించమనీ ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ బి. వోడయ్య నాయకత్వంలో ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును నిన్న కలిసి కోరింది.

వెనుకబడిన తరగతుల సంక్షేమం

రాష్ట్రంలోవెనుకబడినతరగతులసంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమించి, ఒక ప్రత్యేక శాఖను యేర్పాటు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇటీవల ప్రకటించినందుకు అఖిలభారత వెనుకబడిన తరగతుల సమాఖ్య కార్యదర్శి శ్రీ కాటం లక్ష్మీ నారాయణ హర్షం వెలిబుచ్చారు. ఈ నిర్ణయాలు త్వరలో అమలు కాగలవని ఆశాభావం ఆయన వెలిబుచ్చారు.

నక్సలైట్ల క్షమాభిక్షకు బహిరంగ సభ

సుల్తాన్‌బజారు క్లాక్‌టవర్ దగ్గర మే 17 సాయంత్రం 6—30 గం. లకు రాష్ట్ర పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో, నక్సలైట్లు శ్రీ కిష్టాగౌడ్, శ్రీ భూమయ్యలకు ఉరిశిక్ష రద్దు చేయమని కోరేందుకు బహిరంగసభ జరుగుతుంది.

నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యస్. ఆర్. వెంకటేశం నక్సలైట్లు శ్రీ కిష్టాగౌడ్ భూమయ్యలకు క్షమాభిక్ష పెట్టమనిరాష్ట్ర పతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్‌ను అభ్యర్థించారు.

తుకారాంగేటుకు నీటి వసతి

లాలగుడా ప్రజాసంఘం అధ్యక్షుడు శ్రీ సర్దార్ మాధవరావు ఇట్లా వ్రాస్తున్నారు: తుకారాం గేటు ప్రాంతపు ప్రజలకు నీటి వసతి ఎట్టకేలకు లభించింది. 1962లో నేను ఇందుకై ప్రారంభించిన కృషిఈవిధంగా ఫలించినందుకు నాకు సంతోషంగావుంది. అయితే ఈ ప్రాంతంలో మూడువంతుల మేరకు ఇంకా నీరు లభించటంలేదు. ప్రతి ఒక్కరికీ నీరు లభించేటందుకు కృషి చేయగలనని ఇందుమూలంగా అందరికీ మనవి చేసుకుంటున్నాను.

బషీర్‌బాబా దర్శనం

బషీర్‌బాబా ఈనెల 25 నుంచి 30 వరకు మలక్‌పేటలోని అక్బర్ బాగ్‌లో శ్రీ సుబ్రమణ్యం 16.2.21 ఇంట భక్తులకు దర్శనం ఇస్తారు. దర్శనం కోరేవారు ఉదయం 6—9 గం. లమధ్య తమపేర్లను నమోదు చేసుకోవాలి.

జులై 26 నుంచి ఆగస్టు 5 వరకూ భక్తులతో షిండీయాత్రకు కూడా సమ్మతించారు. ఈ యాత్రలో నుజేన్‌నగర్ గుల్‌బర్గా, గంగాపూర్, అక్కల్‌కోట, తుల్జాపూర్, అలందీ, నందర్‌పూరం, ఎల్లోరా అజంతా, నాందేడ్ సందర్శనం కూడా వుంటుంది. షిండీలో అర్చనలు, సంకల్పసిద్ధి యజ్ఞం జరుగుతాయి. ఈ యాత్రలో పాల్గొన గోరేవారు తలకు రూ. 140 హైదరాబాదులో బాబా కార్యాలయం 6—2—941—3లో కట్టి రశీదుపుచ్చుకోవాలి.

గ్రామీణ క్రీడల నిర్వహణకు కొత్త పద్ధతి

పాటియాలా, మే 16: గ్రామీణ క్రీడల నిర్వహణకు ఒక కొత్త పద్ధతిని జనరల్ పి పి. కుమారమంగళం నాయకత్వానగల సంఘం రూపొందించింది.

ఈ పద్ధతి ప్రకారం గ్రామీణ క్రీడలు ప్రతి నాలా నాలుగు గ్రూపులుగా నిర్వహించ బడతాయి. ప్రతి నాలుగేండ్ల కొకసారి అఖిల భారత స్థాయిలో జరుగుతాయి.

ఇటీవలికాలంలో గ్రామీణ క్రీడలలో క్షీణత మందిపాల్గొనటం సంభవించుచున్నది. అందుకని ఈ ఏర్పాటు అవసరమయింది. మొన్న బ్రహరిలో కర్నాటకలోని శివ మొగ్గలో 5వ అఖిల భారత గ్రామీణ క్రీడలు జరిగాయి. వాటిలో 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 1153 మంది బాల బాలికలు పాల్గొన్నారు. అంతమంది పాల్గొనే క్రీడలను నిర్వహించటం ఏ రాష్ట్రానికి అయినా తలకుమించిన భారం కాగలదు. ఆ దృష్ట్యానే ఈ కొత్తపద్ధతి ఆలోచించబడింది.

క్రీడారంగం:

రైల్వేలకు రంగస్వామి కప్పు

భోపాల్, మే 16: నిన్న యిక్కడ జరిగిన జాతీయ హాకీ చాంపియన్ షిప్ డబుల్ లీగ్ ఫైనల్‌లో రైల్వే జట్టు 5—0 గోలులతో తమిళనాడును నోడించి రంగస్వామి కప్పు నిలుపుకున్నది.

రైల్వేలు యీ కప్పు గెల్చుకోవటం యిది 13 వ సారి—పదిసార్లు స్వయంగాను, మూడు సార్లు సమష్టిగాను వీరు ఫైనల్‌లో గెలుపొంది వున్నారు. అభేద్యంగా కనిపించిన రైల్వేల రక్షణ శ్రేణిని చీలదీయటానికి తమిళనాడు ఆటగాడు గోవిందన్ ఎంత ప్రయత్నించినప్పటికి సాధ్యం కాలేదు.

కావలయును

మంచి అనుభవము కలిగిన అక్కౌంటెంటు పూర్తి పనివేళలకు గాని లేక పార్టు టైమ్‌కు గాని కావలెను. ఆసక్తి గలవారు అప్లికేషన్‌తో తే. 10 నుండి మ. 12½ గం. లోపు జ్ఞానైల్ (కాంగ్రెస్ ఆఫీస్‌లోక్కు విజయవాడ) వారిని సంప్రదించవలెను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

షెడ్యూల్డు కాస్ట్స్ అండ్ షెడ్యూల్డు ట్రయిబ్స్ వారికి సెంట్రల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజి

ఐ.టి.ఐ. కాంపస్, మల్లేపల్లి, హైదరాబాద్-500028 ఏ. పి.

ప్రకటన నెం. 1/75

ఈ క్రింద తెలిపిన పనులకు షెడ్యూల్డు కులాలు, మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు రీజినల్ ఎంప్లాయిమెంటు ఆఫీసర్, సెంట్రల్ ఎక్సేంజి ఫర్ షెడ్యూల్డులు కేస్టు, షెడ్యూల్డు ట్రైబ్‌పెల్, ఐ. టి. ఐ. కాంపస్, మల్లేపల్లి, హైదరాబాదు—500028, ఏ. పి. వారికి 30—5—1975వతేదిన గాని, అంతకు ముందుగాని చేరవలెను. దరఖాస్తుదారు/దారురాలు ఆంధ్రప్రదేశ్‌లో ఏదైనా ఎక్సేంజిలో తమ పేరు నమోదు చేయించుకున్న వారై ఉండవలెను. ఒకవేళ అతడు/ఆమె ఇంతకుముందు ఏ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజిలో నైనా నమోదు చేయించుకొని యుండిన యెడల అతడు/ ఆమె దగ్గరలోని ఏ ఎంప్లాయిమెంటు ఎక్సేంజిలో నమోదు చేయించుకున్నదీ దరఖాస్తులు పంపునప్పుడు దయచేసి పేర్కొనవలెను.

ఖాళీల వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి.

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మవులాలీ హైదరాబాదు—500040.

1. స్టెనో టైపిస్టు:— 10 స్థానములు. షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగలకు కేటాయించబడినవి.
   వయస్సు :—15—12—1974 నాటికి 18—30 సంవత్సరములు.
   అర్హతలు : మెట్రిక్యులేషన్‌తో టైపురైటింగు హయ్యరు మరియు షార్టుహాండు, లోయరు గ్రేడు.
   జీతం స్కేలు: రు. 265నుండి 355 + నిబంధనలననుసరించి మామూలుఅలవెన్సులు
   పనిచేయు స్థలము : ఇ. సి. ఐ. ఎల్. మవులాలీ, హైదరాబాదు—500040.
   గ్రేడ్స్‌మన్ 'బి' రేడియో మెకానిక్కులు : 10 స్థానములు షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగలకు.
   వయస్సు : 15—1—1975 నాటికి 18—30 సంవత్సరములు.
   అర్హతలు : మెట్రిక్యులేషను లేక దానికి సమానమైన పరీక్ష + పేరు పొందిన కంపెనీలో ప్రింటెడ్‌సర్క్యూట్ బోర్డు వైరింగు మరియు ఏంప్లిఫైర్ డ్రిగ్గరింగ్ కాస్కెట్టు వగైరా టెస్టింగులలో ఒక సంవత్సరం అనుభవం లేక మెట్రిక్యులేషనుతో పై విధానాల్లో నాలుగు సంవత్సరాల అనుభవం (రేడ్ అప్ రేడియో మెకానిక్‌లో 1961 పట్టంక్రింద శిక్షణను పూర్తిచేసిన అభ్యర్థులు.
   జీతము స్కేలు : రు. 235—7—305 + కరువుభత్యం, + ఇంటిఅద్దెభత్యం & నిబంధనలప్రకారం ఇతర సౌకర్యాలు మొత్తం రాబడి: రు. 421—25.
   పనిచేయు స్థలము : ఇ. సి. ఐ. ఎల్, మవులాలీ హైదరాబాదు—500040.

హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్, బాలానగర్‌పమ్ము, హైదరాబాదు—500042 ఏ.పి.

3. వెల్డర్ 'బి' : ఒక స్థానము— షెడ్యూల్డు తెగకు కేటాయించబడినది.
   వయస్సు: 35 సంవత్సరముల లోపు (షెడ్యూల్డు తెగలకు 5 సం.లు మినహాయింపు)
   అర్హతలు: హెచ్. ఎస్. సి. + ఏ విధమైన అనుభవం లేకుండా వెల్డింగు (రేడులో ఎస్. ఎ. సి. లేక హెచ్. ఎస్. సి. + ఏ. బి. ఐ. వెల్డింగు (రేడులో పేరు పొందిన కంపెనీలో వెల్డింగు సెషన్సులో ఒకవిడాది అనుభవం, సాంకేతిక (డాయింగులను అర్థం చేసుకో గలిగిఉండాలి. స్పాట్ వెల్డింగు సెషనుపై అనుభవం గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. షెడ్యూల్డు తెగల విషయంలో అనుభవం సడలింపబడును.
   జీతము స్కేలు : రు. 230—6—266—7—329 + కరువు భత్యం 179—30 + ఇంటి అద్దెభత్యం, రు. 25—నెలకు.
   పనిచేయు స్థలము : హెచ్. ఎ. ఎల్, పి. ఒ. బాలానగర్, హైదరాబాద్—500042

డెప్యూటీ డైరెక్టర్ జనరల్, జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ముకరం జాహి రోడ్డు, హైదరాబాదు—500001.

4. డ్రాఫ్ట్‌మెన్ (గ్రేడ్—II : ఒక స్థానము షెడ్యూల్డు తెగలకు కేటాయించబడినది.
   వయస్సు : 18 నుంచి 28 సంవత్సరముల మధ్య.
   అర్హతలు : మెట్రిక్యులేషనుతో ఏదైనా గుర్తింపబడిన కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్‌లో డ్రాఫ్ట్స్‌మెన్‌షిప్ సర్టిఫికేటు.
   అనుభవము : ఫెర్రో ప్రింటింగు మెషిను నడుపుటలో అనుభవము
   జీతము స్కేలు : రు. 260—8—300—ఇ. బి.—8—340—10—380—ఇబి—10—430.

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మవులాలీ హైదరాబాదు—500040

5. స్టెనో టైపిస్టు: ఒకస్థానము షెడ్యూల్డు కులములకు మరియు షెడ్యూల్డు తెగలకు కేటాయించబడినది.
   వయస్సు : 10—4—75వ తేదికి 18—25 సంవత్సరములు (షెడ్యూల్డు కులములు & షెడ్యూల్డు తెగలవిషయంలో 5సంవత్సరములుసడలింపు గలదు)
   అర్హతలు : మెట్రిక్యులేషన్ లేక పి. యు. సి. షార్టుహాండ్ లోయరు గ్రేడులో (కనీసపు వేగం నిముషమునకు 80 పదములు) మరియు హైయర్ గ్రేడు టైపురైటింగు (కనీసపు వేగము నిముషమునకు40 పదములు కోరబడినది.
   స్టెనో టైపిస్టుగా పనిచేసి కొంత అనుభవము గల వారికి ప్రాధాన్యత యివ్వబడును
   జీతము స్కేలు : రు. 265—9—355—డి. ఏ. మరియు ఇంటి అద్దె మరియు నిబంధనలప్రకారం యితర సౌకర్యాలు మొత్తం రాబడి రు. 507—05
   పనిచేయవలసిన స్థలము: ఇసిఐఎల్. మవులాలి. హైదరాబాద్—500040 ఏ.పి
   స్టెనోగ్రాఫర్ : 2 ఖాళీలు, ఎస్. సి. / ఎస్. టి. వారికి కేటాయింపు.
   వయస్సు : 1—4—1975 నాటికి 18—25 యేండ్లు (షెడ్యూల్డుకులము & షెడ్యూల్డు తెగల వారికి 5 యేండ్లు వరకు సడలింపబడ గలదు.)
   అర్హతలు : సమ్యముగా (గ్రాడ్యుయేట్ అయివుండాలి, షార్టుహాండ్, హైయర్ గ్రేడు పరీక్షయందు (కనీసం నిముషమునకు 120 పదములు వేగములోను మరియు టైపురైటింగు హయ్యర్ గ్రేడ్ పరీక్షయందు (కనీసం నిముషమునకు 40 పదముల వేగములోను) ఉత్తీర్ణులై వుండవలెను పరీక్షకి యీవిధంగా కనీసం 1 సంవత్సరం అనుభవం వుండవలెను.
   జీతం స్కేలు రు. 335—15—560 + డి. ఏ. + యింటిఅద్దె. & నిబంధనలప్రకారం యితర సౌకర్యములు మొత్తం రాబడి నెలకు రు.620—65
   పనిచేయవలసిన స్థలము : ఇ. సి. ఐ. ఎల్. మవులాలి, హైదరాబాద్—500040

డైరెక్టర్.

నిర్యాణము

నా యొక్క జ్యేష్ఠకుమారుడు
జమ్మలమడక విజయకుమార్
10.5.75 తేదీ రాత్రి గం 12.25లకు
ఐర్గస్సుడైనాడని తెలుపుటకు చింతించుచున్నాను. పెద్ద కర్మ హైదరాబాదులోని నా స్వగృహమందు 19,5,75న జరుగును.

జమ్మలమడక వెంకటేశ్వరరావు,
1.8.499/14/3, చిక్కడపల్లి
హైదరాబాదు—20.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
జి. బి. మెకానికల్ సర్కిల్, ధవళేశ్వరమువారి ఆఫీసు,

టెండరు నోటీసు No. 2/75—76/1175 M. Dt. 1-5-75

టెండరు దాఖలు చేయవలసిన తేదీ — 2—6—75 సా. 4 గం.

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము

పశువుల పరిశోధన క్షేత్రము,
పలమనేరు, చిత్తూరు జిల్లా.

వేలము నోటీసు

పాల్లికారు, పుంగనూరు, రెడ్‌డేను, పోల్ స్టీను, జర్సీ సంకరములకు చెందిన 74 పశువులను 11–6–1975 బుధవారం ఉదయం 11.00 గంటలకు చిత్తూరు జిల్లా తిరుపతి వెటర్నరీ కాలేజిఆవరణములో బహిరంగముగాంవేలమువేయుదురువేలములో పాల్గొనదలచువారు నూరురూపాయలు ధరావత్తు కట్టి, కొనిన పశువుల విలువపూర్తిగా చెల్లించి వెంటనే పశువులను తీసుకొని పోవలెను.

వివరములు పశు పరిశోధనాకేంద్రము ఆఫీసునుండి పొందవచ్చును.

(సం.) పి. శ్రీరామమూర్తి,
సైంటిస్ట్—ఇన్—చార్జి



ఓంకారేశ్వర ఫిలిమ్స్
"ప్రొడక్షన్ నెం. 1" (కలర్)
దర్శకత్వం: నాగాంజనేయులు
('బుజ్జెమ్మ–బుల్లాడు' ఫేమ్)
నిర్మాత: కె. సుగమ్‌బాబు ★ సంగీతం: సత్యం
నిర్మాణ నిర్వహణ: జి. కృష్ణమూర్తి
మేము నిర్మిస్తున్న ఈ వినూత్న సాంఘిక చిత్రంలో నటించుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు తమ ఫోటోలను మా ఆఫీసుకు వెంటనే పంపగోరుతున్నాము.
పెద్ద పోస్టాఫీసు వీధి, కొత్తపేట, గుంటూరు–1.
18, నాదముని స్ట్రీట్, టి. నగర్, మద్రాసు–17

86 వ రోజు

గుంటూరు రామనామ క్షేత్ర స్వర్ణోత్సవాలు

గుంటూరు, మే 15: గుంటూరులో ఏర్పాటుచేసిన రామనామ క్షేత్రం స్వర్ణోత్సవాలు యీ సంవత్సరం డిశంబరులో జరుపుతారు.

ఈ సందర్భంగా 50 కోట్ల లిఖిత నామ జపం పూర్తి చేయాలని సంకల్పించారు. ఇందు పాల్గొనదలచినవారికి పుస్తకాలు కరపత్రాలు ఉచితంగా సంఘంవారు సప్లయి చేస్తారు.

108 సార్లు రామాయణ పారాయణం చేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. వాల్మీకి రామాయణం తెలుగు సంక్షిప్త ప్రతిని ఉచితంగా సప్లయి చేస్తారు.

కోటి తులసి దళ అర్చన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. 15 రూపాయలు చెల్లిస్తే ఒక రోజు ఒక మందిరాన్ని ఇందు నిమిత్తము రిజర్వు చేస్తారు. వివరములు గుంటూరులోని రామనామ క్షేత్రం వారికి వ్రాసి తెలుసుకోవచ్చు.

మంత్రి మునిస్వామి పర్యటన

హైదరాబాదు, మే 16: మంత్రి డి. మునిస్వామి మే 20న హైదరాబాదులోబయలుదేరి కర్నూలు వెళ్తారు. మర్నాడు బెంగుళూరు వెళ్తారు. 22, 25, తేదీల్లో అక్కడ వుండి 26న తిరుపతి వెళ్తారు. మర్నాడు రేణిగుంటలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. 28న కోడూరులో ఒక ఉత్సవంలో పాల్గొంటారు. అదే రోజు రాత్రి హైదరాబాదుకు బయలుదేరుతారు.

పరీక్షలకు 144 సెక్షన్

నిడుబ్రోలు, మే 15: ఇంటర్మీడియెట్ పరీక్షల సందర్భంగా తాలూకా మెజిస్ట్రేటు పి. బి. ఎన్. కాలేజీ ప్రాంతాల్లో 144 సెక్షను ధించారు. 220 మంది విద్యార్థులు రీక్షకు కూర్చొంటున్నారు. మే 31వరకు నిషేధాజ్ఞలు అమలులో వుంటుంది.

ఉన్నత విద్యకు ప్రత్యేక శాఖ: ముఖ్యమంత్రి పూనిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 16: రాష్ట్ర విద్యా శాఖను విభజించి ఉన్నతవిద్యకోసం ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పరచాలనీ, ఆ శాఖాధిపతిగా ప్రముఖ విద్యావేత్త నెవరినయినా నియమించాలనీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆలోచిస్తున్నట్లు ప్రభుత్వ కళాశాలల గజెటెడ్ ఉపాధ్యాయుల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీ నిశ్శంకరావు వెంకటరత్నం(ఎం.ఎల్.ఎ.) నాయకత్వాన శ్రీ కోటేశ్వరరావు ప్రభృతులు నిన్న ఉదయం ముఖ్యమంత్రిని కలిసినపుడు ఆయన ఈ అభిప్రాయం వెల్లడించారు.

ఉన్నత విద్యకోసం ప్రత్యేక శాఖను ఏర్పరచాలనీ, కళాశాలలలో లెక్చరర్ల (శాఖాధిపతుల) కేడరును కొనసాగించాలనీ, ప్రయివేటు కళాశాలలతో సమానంగా ప్రభుత్వ కళాశాలల ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలకు పెంచాలనీ ఈ ప్రతినిధివర్గం ఒక వినతిపత్రంలో కోరింది.

ఉన్నత విద్యకోసం ప్రత్యేక శాఖను పెట్టినపుడు ఆ శాఖలో ఉన్నత పదవులు అన్నిటికోసం కళాశాలలనుంచే అభ్యర్థులను ఎన్నుకొనేట్లు చేయాలని కూడా ముఖ్యమంత్రి అనుకుంటున్నారట. రాష్ట్రంలో విద్యావ్యవస్థను గూర్చి పరిశీలనకోసం నియమింపబడిన ఆడ్మిని స్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల బృందం నివేదిక కోసం తాము ఎదురు చూస్తున్నామనీ, ఆ నివేదిక అందగానే ఈ మార్పులు సాధ్యమనీ శ్రీ వెంగళరావు ఈ ప్రతినిధివర్గానికి తెలిపినట్లు తెలుస్తున్నది.

లెక్చరర్ల కేడరును కొనసాగనిచ్చి, రు.701600 ల యు. జి. సి. స్కేలు ఇచ్చే విషయంకూడా సానుభూతి పరిశీలిస్తామనీలో పదవీ విరమణ వయస్సు విషయంలో ప్రయివేటు, ప్రభుత్వ కళాశాల మధ్య వ్యత్యాసం తొలగిస్తామని కూడా ముఖ్యమంత్రి హామీ నిచ్చినట్లు శ్రీ కోటేశ్వరరావు చెప్పారు.

శ్రీశైలంలో యాత్రికులకు సత్రములు, కాటేజిల నిర్మాణం

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, మే 15: శ్రీశైలంలో యాత్రికులు నివసించడానికి సత్రాలు అత్యవసరంగా నిర్మించాలని ఇక్కడి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీశైలం దేవస్థానం బోర్డు చైర్మెన్ శ్రీ కె. వి. కృష్ణమూర్తి చెప్పారు. కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, రాష్ట్రాల నుంచి శివరాత్రికి వేనవేలు ప్రజలు వస్తుంటారని, ఉగాదిరోజున కూడా యాత్రికులు, తండోప తండలుగా వస్తారని నివాస యోగ్యమైన భవనాలు లేక వారు ఎంతో ఇబ్బంది పడుతూ వుంటారని అన్నారు. ఇప్పుడు ఒక సత్రం వుంది కాని,అది పూర్తిగా దేవస్థానం ఉద్యోగులతోనే నిండిపోయి వుంటుందని చెప్పారు. సత్రముల నిర్మాణానికి, కాటేజీల నిర్మాణానికి ప్రభుత్వంసత్వర చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పేదయాత్రీకులు ఉచితంగా వుండటానికి ఒక సత్రం ముఖ్యంగా అవసరమన్నారు.

దేవస్థానం సభ్యుడు శ్రీ ఓ. వి. రమణయ్య మాట్లాడుతూ— కాటేజీల నిర్మాణానికి ఏభయిమంది దాతలు ముందుకు వచ్చారని దేవదాయ కమిషనర్ నుంచి పర్మిషన్ రాగానే వాటి నిర్మాణం జరుగుతుందని చెప్పారు.

ఇక్కడ నడిపే కేంటీన్ కూడా అంత మాత్రంగానే వుంటున్నదని దానిని అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవస్థానానికి ఒక సలహా సంఘం వుంది గాని వారికి ఎటువంటి అధికారాలు లేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేక పోతున్నారని విశదం చేశారు. అలాగే వైద్య సౌకర్యాలు గూడా సంతృప్తి కరంగాలేవని దేవస్థానం యాత్రికులకు ఎన్నో సదుపాయాలు కలిగించవలసిన అవసరం వుందని చెప్పారు.

జనసాహితి వార్షికోత్సవం

హుజూరాబాద్, మే 15: స్థానిక జనసాహితి సాహిత్య సాంస్కృతిక సంస్థ ప్రథమ వార్షికోత్సవానికి మహాకవి శ్రీశ్రీ అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీనివాస్ స్వాగతం చెప్పారు. మహాకవి శ్రీశ్రీ 'నిప్పు రవ్వలు' అనే కవితా సంపుటిని ఆవిష్కరించారు. శ్రీయుతులు చెరబండరాజు, లోచన్, నరదరాజు, తాడిగిరి పోతారాజు, జగన్మోహనరెడ్డి, ఎం.నర్సయ్య వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

పంచాయితీరాజ్ ఉద్యోగుల సంఘం

రాజంపేట, మే 15 బ్లాక్ లెవల్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘానికి ఈ క్రిందివారు కార్యవర్గంగా ఎన్నుకోబడ్డారు. అధ్యక్షుడు శ్రీ ఎమ్. నారాయణ చెట్టి, ఉపాధ్యక్షులు బి. ఆనందతీర్థాచార్, కార్యదర్శి శ్రీ సయ్యద్‌బాషా. సభకు శ్రీ ఎమ్. రామకృష్ణారెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీ సయ్యద్ సమ్‌ముద్దీన్ వందన సమర్పణ చేశారు.

విద్యుచ్ఛక్తిశాఖామంత్రి పర్యటన

హైదరాబాద్, మే 16: విద్యుచ్ఛక్తి శాఖామంత్రి, శ్రీ జి. రాజారావు, మే 17న హైదరాబాదు నుండి ఆర్మూరు వెళ్తారు. మరుసటిరోజు నిజామాబాదు సందర్శించి రాజధానికి తిరిగివస్తారు.

కామారెడ్డి వద్ద లారీ ప్రమాదం: ఇద్దరి మృతి

హైదరాబాద్, మే 16: నిజామాబాద్ జిల్లా కామారెడ్డి నుంచి సుమారు 4 కిలోమీటర్ల దూరంలో వున్న అగ్రహారంవద్ద ఉప్పు మూటలు, యితర కిరాణా సరుకులు వేసుకొని పోతున్న లారీ ఒకటి ఒక ఎద్దుబండిని గుద్ది తల్కిందులైనప్పుడు కాబిన్‌లో వున్న జొన్నెం నారాయణ, బాడీలోవున్న కమల్ అనే యిద్దరు వ్యక్తులు అక్కడి కక్కడే మరణించారు. కామారెడ్డి నుంచి కందరాన్ సేటుకు ఇస్మాయిల్ డ్రైవరుగా వున్నట్లు చెప్పబడుతున్నది.

ఈ ప్రమాదం మంగళవారంనాడు సంభవించింది. (ఎ.ఎన్.ఎస్.)

దేశీయాంగమంత్రి

హైదరాబాద్, మే 16: దేశీయాంగ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి యీ 24 మధ్యాహ్నం పోర్ట్ బ్లెయర్ నుంచి ఐ.ఏ.ఎఫ్. విమానంలో యిక్కడికి వస్తారు. 25 ఉదయం తిరిగి ఢిల్లీ వెడతారు. హైదరాబాద్‌లో ఆయన రాజభవన్‌లో వుంటారు.

విగ్రహాల దొంగ అరెస్టు

కడప, మే 15: ఈ నగరంలోని ఆకులపల్లి గ్రామం దేవాలయంలో దొంగిలించబడిన విగ్రహాలు దొరికాయి. ఈసందర్భంగా పోలు లనీకిరెడ్డి అనే అతన్ని పోలీసులు అరెస్టు చేశారు.

ఇవి చౌడేశ్వరీ దేవి విగ్రహాలు. పంచలోహాలతో తయారు చెయ్యబడినవి. ఒక్కో విగ్రహం అరుడు కిలో గ్రాములు బరువు ఉన్నాయి. ఈ విగ్రహాలు క్రిందట నూర్పిలో అపహరించ బడ్డాయి.

నక్సలైట్ల ఉరిశిక్ష రద్దుకు విజ్ఞప్తి

హైదరాబాదు, మే 16: నక్సలైట్లు శ్రీ భూమయ్య, శ్రీ కిష్టాగౌడ్‌లకు విధించిన ఉరిశిక్షను రద్దుచేయాలని కోరుతూ రాజకీయ ఆందోళనా కారులకు మరణదండన విధించడం ప్రజాస్వామికం కాదనీ, శాసన మండలిలో సోషలిస్ట్ డెమోక్రాటిక్ ప్రభుత్వ సభ్యులు శ్రీయుతులు పి. వి. రాఘవా చారి, యస్. రామకృష్ణయ్య, యం. బాలకిష్టమ్మ, పి. భుజంగరావు, సి. రామబ్రహ్మం, నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

★ ధన్యవాదములు ★

యశోదకృష్ణ

శతదినోత్సవ వేడుకలకు విచ్చేసి జయప్రదం గావించిన నటీనటులకు, దర్శక, సాంకేతిక నిపుణులకు, ప్రేక్షకులకు. శుభాకాంక్షలు పంపిన శ్రేయోభిలాషులకు మా ధన్యవాదములు.

కృతజ్ఞతాభివందనములతో,

భవదీయులు,

వీనస్ మహిజా పిక్చర్స్, మద్రాసు
నవయుగ ఫిలింస్, విజయవాడ





గంటల పంచాంగం

శ్రీ రాక్షస నం. వైశాఖ శుద్ధ షష్ఠి 1975 మే 17 శనివారం
శుద్ధ షష్ఠి ఉ. 7.07. ఏష్య నక్షత్రము ఉ. 5.05, పుష్యమి ప. 11.37, వర్జ్యం రా. 11.43 ల 1.14 కు. 1975 మే 18 ఆదివారం శుద్ధ అష్టమి రా. 2.50, ఆశ్లేష ప. 10.18, వర్జ్యం రా. 9.33 ల 11—03 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ రాక్షస నం. వైశాఖ శుద్ధ షష్ఠి శనివారం

భారత్ - పాకిస్తాన్ చర్చలు

భారత్ — పాకిస్తాన్‌ల మధ్య వివిధ సమస్యల పరిష్కారంకోసం, ఆరునెలల తరువాత మళ్ళీ ఉభయ ప్రతినిధివర్గాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు ప్రారంభమవడం గమనార్హమైన విషయం. ఈ చర్చల పునః ప్రారంభానికి పాకిస్తాన్ అంగీకరించడమేగాక సిమ్లా ఒప్పందాన్ని దృష్టిలో పెట్టుకొని చర్చలను ఫలవంతం చేయాలన్న దృఢ సంకల్పాన్ని ఆ దేశం ప్రతినిధివర్గం నాయకుడు వ్యక్తం చేయడం కూడా సంతోషించదగిన విషయం.

ఉపఖండంలో సుస్థిరమైన శాంతి నెలకొనడానికి ఉభయదేశాల మధ్య సంబంధాలు మామూలు స్థాయికి రావడానికి, అపరిష్కృతంగా వున్న సమస్య లన్నింటినీ ద్వైపాక్షిక చర్చల ద్వారా సమరసంగా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకోవాలని సిమ్లా ఒప్పందం నిర్దేశించింది. అయినా ఈ ఒప్పందా న్నుసరించి సమస్యల పరిష్కారంలోగాని, సంబంధాల పునరుద్ధరణలోగాని సాధించిన పురోభివృద్ధి అట్టే లేదంటే అందుకు పాకిస్తానే కారణమని చెప్పవలసి వుంటుంది. క్రితం సంవత్సరం మే 18వ భారత్ అణు ప్రకియను భూగర్భంలో పరీక్ష చేసినది లగాయతు ప్రతి చిన్న విషయంపైనా గగ్గోలు లేవదీయడం, కాశ్మీర్, సిక్కిమ్ ఒప్పందాలను దుయ్యబడుతూ, భారత్‌పై దుష్ప్రచారము కొనసాగించడం, యిచ్చి చాలవన్నట్లుగా అమెరికానుండి ఆయుధ సహాయం పొందుతూ, మరో యుద్ధానికి సన్నాహపడుతున్నట్లు మాట్లాడటం, ఈ అన్నింటివల్ల సిమ్లా ఒప్పందానికి తీవ్రమైన విఘాతం ఏర్పడింది. భారత్‌ను అప్రతిష్ఠపాలు చెయ్యాలన్న తన కుక్షి ఫలించకో, మరే కారణంవల్లనో పాకిస్తాన్ ధోరణిలో కొంత మార్పు వచ్చి, తిరిగి సిమ్లా ఒప్పందం అమలు గురించి మాట్లాడటం మొదలుపెట్టింది. ఇటీవల తంతి తపాలా సౌకర్యాల పునరుద్ధరణ, వ్యాపార, నౌకా వాణిజ్య వ్యవహారాలు గురించి ఒప్పందాలు సాధ్యమైనవంటే పాక్ వైఖరిలో వచ్చిన మార్పే కొంతవరకు కారణం.

ఇప్పుడు న్యూఢిల్లీలో ప్రారంభమైన చర్చలలో పౌర విమాన యానం, విమాన సర్వీసుల అనుసంధానం, భారత్ భూభాగం మీదుగా పాక్ విమానాల ప్రయాణం మొదలైనవాటితోపాటు, కాశ్మీర్‌లో చీనాబ్ నదిపై భారత్ నిర్మించదలచిన సలాల్ డామ్ విషయము చర్చకు రాగలవని తెలుస్తున్నది. నాలుగు సంవత్సరాల క్రితం భారత్ విమానాన్ని దారి మళ్లించి పాక్ భూభాగంపై దింపి, దానిని ధ్వంసం చేసినప్పటినుంచీ భారత్ భూభాగం మీదుగా పాక్ విమాన ప్రయాణాలను నిషేధించడం జరిగింది. ఈ వివాదాన్ని పరిష్కరించుకునేందుకు క్రితం నవంబరులో ఇస్లామాబాద్‌లో కొంతమటుకు చర్చలు జరిగాయి. కానీ అంతర్జాతీయ విమాన సంస్థ ఎదుట యిందుకు సంబంధించిన కేసుల ఉపసంహరణ విషయమై పాకిస్తాన్ వైఖరివల్ల ఆ చర్చలు మధ్యలోనే ఆగిపోవలసి వచ్చింది. ఇప్పుడు పాక్ వైఖరిలో మార్పు వచ్చింది అంటున్నారు. అలాగే చీనాబ్ నదిపై సలాల్ డామ్ నిర్మాణం విషయంలో కూడా పాకిస్తాన్ అపోహలు తొలగించుకుని సమస్యను సవ్యంగా అర్థం చేసుకోగలిగితే మంచిదే.

ఒక్క పౌర విమానయానం మీదనే గాదు, సమిష్ట్ర ప్రయోజన దాయకమైన తదితర విషయాలపై కూడా సుహృద్భావంతో, యిచ్చి పుచ్చుకునే ధోరణిలో ఒప్పందాన్ని కుదుర్చుకోడానికే తాను ఢిల్లీ వచ్చినట్లు పాక్ ప్రతినిధివర్గం నాయకుడన్నారు. ఈ ప్రకటనకు తగ్గట్లుగా చర్చలు కొనసాగడానికి తోడ్పడితే ఒప్పందం కుదరకపోవడమనేది వుండదు.

ఎన్నికల పొత్తులకు ప్రతిపక్షాల తాపత్రయం: ప్రధాని విమర్శ

న్యూఢిల్లీ, మే 16: ఎన్నికలు దగ్గర పడటంతో ప్రతిపక్షాలు కాంగ్రెసును వోడించే ఏకైక లక్ష్యంతో ఒక సంఘటనగా ఏర్పడటానికి తీవ్రంగా తంటాలు పడుతున్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తెల్పారు.

ఇక్కడ ఫాసిజం ప్రమాదాలకు వ్యతిరేకంగా జరుగుతున్న జాతీయ మహాసభకు ఒక సందేశాన్ని ఇస్తూ ఆమె ఈ పార్టీలకు వేర్వేరు సిద్ధాంతాలు, లక్ష్యాలు ఉన్నాయని తెల్పారు. వీటిలో తమ అభ్యుదయకరమైన, లౌకిక పార్టీలుగా చెప్పుకుంటున్న పార్టీలు సైతం ఒక కనీస కార్యక్రమాన్ని రూపొందించుకోవాలన్న ఆత్రుతతో తమ విధానాలను విడిచిపెట్టడానికి సిద్ధపడుతున్నాయని చెప్పారు.

ఇటువంటి అవకాశవాదంతో జరిపే కృషి మూర్కుపు పట్టుదల, దౌర్జన్యాలతో నమ్మకం కల పార్టీలను బలపరుస్తుందని ఆమె తెలియ జేశారు.

అంటువల్ల కాంగ్రెసువాదులు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

మచిలీపట్టణంలో గాలిదుమారం వడగళ్ల వాన

మచిలీపట్నం, మే 16: వారం రోజులుగా మండిపోతున్న ఎండల తర్వాత నిన్న సిక్కడ పెద్ద గాలి దుమారం లేచింది. వడగండ్ల వాన కురిసింది. ఈ ప్రాంతంలో కొన్నాళ్ళుగా వడగాడ్పులు వీస్తున్నాయి.

గాలిదుమారం, పెద్ద గాలులవల్ల పంటలకు నష్టం కలగటమే కాకుండా మామిడి కాయలు కూడా రాలిపోయాయని తెలుస్తున్నది.

విస్తరిస్తున్న ఖమ్మం పట్టణావసరాలు

విద్యారంగంలో ఖమ్మం పట్టణానికి ప్రాధాన్యం ఉంది. ఎందుకంటే పొరుగు కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతాలైన తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాల విద్యార్థులు కళాశాల విద్యకు ఖమ్మాన్నే ఎన్నుకుంటారు. జిల్లాలో దాదాపు నూరు ఉన్నత పాఠశాలలున్నాయి. అంచేత పట్టణంలో ఉన్న మూడు డిగ్రీ కళాశాలలు విద్యార్థుల అవసరాల కెంత మాత్రం చాలడంలేదు. ప్రభుత్వంవారు కనీసం వచ్చే విద్యా సంవత్సరం నుండియైనా మరొక జూనియర్‌కళాశాల స్థాపించాల్సిన అవసరం వుంది. విద్యార్థులకు వసతి గృహాల నడుపాయం పట్టణంలో స్వల్పం. ఉదారు లెవరైనా ముందుకు వచ్చి పూనుకొనవలసి వుంది. జిల్లాలో అనేకమైన ఉన్నత పాఠశాలలున్న కారణంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయుల కొరత వుంది. కనుక యీ పట్టణంలో ప్రభుత్వంవారు బి. ఇ. డి, శిక్షణ కళాశాల ఏర్పరిస్తే చుట్టు ప్రక్కల చాల ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుంది. విద్యార్థులు పోస్టు—గ్రాడ్యుయేటుస్థాయి విద్య నభ్యసించడానికి దూరం పోవలసి వస్తున్నది. కాబట్టి కనీసం కొన్ని అంశాలలోనైనా పోస్టు—గ్రాడ్యుయేటు తరగతులు వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించాలి.

గృహ వసతి

పట్టణ ప్రజ లెదుర్కొంటున్నమరొక సమస్య గృహవసతి. వాగార్జునసాగర్‌కాలువ త్రవ్వకపు కార్యాలయములు వచ్చిన తరువాత ఈ సమస్య తీవ్రమైంది. ప్రభుత్వంవారు హౌసింగ్‌బోర్డు వారి సహకారంతో నెరవేరు కాలనీల నిర్మించే బృహత్తర పథకానికి పూనుకోవాలి. ప్రస్తుత నీటి సరఫరా పథకాలు ఉన్న జనాభా కెంత మాత్రము చాలవు. దేనివలో యిబ్బంది పడకుండ సురక్షిత నీటిసరఫరా పథకాన్ని చేపట్టాలి. పట్టణం ఒకే వైపుకు విస్తరించడం, తక్కిన ప్రాంతాలు స్తబ్ధంగా వుండటం నేడు జరుగుతోంది. అందు కవకాశం లేకుండ పట్టణ పునర్నిర్మాణ ప్రణాళికను ప్రభుత్వం రూపొందించాలి. ఇప్పుడున్న సిటీబస్సులు, రూట్లు ఇంకా పెంపొందాలి.

ఈ పట్టణంలో మరొక ప్రధానావసరం యేమిటంటే సభా మందిరం లేక పోవడం. అట్లాగే యిప్పుడున్న ప్రధానతపాలాకార్యాలయంలో పని చూచుకోవడానికి వెళ్లితే రోడ్డు వొప్పుపాలోనికి వెళ్లటమే కాబట్టి ఆ భవనాన్ని విస్తరించడం జరగాలి లేదా మరొక ప్రాంతానికి మార్చాలి.

పార్కు కొరత

పట్టణంలో ప్రజలు సాయంకాలం విశ్రాంతి పొందడానికి సరియైన పార్కు లేదు. బస్సుస్టాండువద్ద పార్కు తదనుగుణమైనది కాదు. కాబట్టి పట్టణానికి ఆనుకొనివున్న సరసింహస్వామి దేవాలయపు గుట్ట ప్రాంతాన్ని చక్కని విహార కేంద్రంగా రూపొందిస్తే భక్తీరక్తీ కూడ వస్తాయి. ఏ నాడో సగం నిర్మాణం చేసి ఆగిపోయిన స్టేడియం కూడ త్వరలో పూర్తి గావించడం విద్యార్థుల, యువకుల క్రీడావసరాలకు దోహదమిస్తుంది. ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని హంగులతో గూడిన ఆపరేషను థియేటరు ఏర్పాటు చిరకాలంగా వాంఛితమైనది. అది కూడ ఏర్పడాలి.

ఇక రవాణా సౌకర్యాల విషయంలోదూర ప్రాంతాల వారికి సౌకర్యంగానే ఉన్నది కాని పల్లెటూళ్లకు సౌకర్యాలు తక్కువ. రద్దు చేసిన పూర్వీ ప్యాసింజరును వెంటనే ప్రవేశపెట్టి, విజయవాడ వరకు మరొక రైలు బండి నడపాలి. విజయవాడకు బస్సు సౌకర్యాలు యింకా పెరగాలి. వీలుంటే ఖమ్మం విజయవాడలమధ్య షటిలు రైలును సర్వీసులను విస్తారంగా ప్రవేశపెట్టాలి. రైల్వే స్టేషనులో రిజర్వేషను సౌకర్యాలు యింకా విస్తరించాలి. రైలు పట్టాల మధ్యగా ప్రజలు దాటుకుండ. లెవెల్ క్రాసింగు వంతెనలు చివరవరకు విస్తరించాలి.

"సుచంద్ర"

అనేక సాహిత్య సాంస్కృతిక సభలు, ఆంధ్ర తెలంగాణాల కూడలి యగుటయే రాష్ట్ర వ్యాప్త సభలుగూడ అతి తరుచుగ జరుగుతుంటాయి. నాటక, సంగీత కళాసంస్థలు గూడా చాల వున్నాయి. కాబట్టి పురపాలక సంఘంవారు ప్రభుత్వ సహాయం చేపట్టి సత్వరమే అన్ని హంగులతో 'ఆడిటోరియం' నిర్మాణం చేయడానికి పూనుకోవాలి.

పట్టణ ప్రజలకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరల కందించడానికి సూపరు బజారు నిర్మాణం పట్టణ మధ్య భాగంలో నెలకొల్పాలి. ఇప్పుడున్న కూరగాయల మార్కెటు వాతావరణం చాల రద్దీగా ఉంటున్నది. కాబట్టి దానిని మరొక వసతిగల ప్రాంతానికి మార్చాలి.

నారాయణ ఖేడ్‌లో పాలశీతల కేంద్రం

హైదరాబాదు, మే 15: (ఎ. ఎస్. ఎస్) నారాయణ ఖేడ్‌లో ఒక పాలశీతల కేంద్రాన్ని మంత్రి శ్రీ ఎస్. వెంకట రామరెడ్డి శంఖుస్థాపన చేశారు.

గ్రామప్రాంతాల్లో పాల పరిశ్రమ ఆవశ్యకత గురించి మాట్లాడుతూ— సన్నకారు రైతుల సహాయానికి ప్రభుత్వం 6 నుంచి ఏడు కోట్ల రూపాయల వరకు అప్పుడిండ, మరో ఒకటిన్నర కోట్లు సబ్సిడీకింద ఇస్తున్నదని ఈ సందర్భంగా మంత్రి తెలియపరచారు. మెదక్‌లో ఇప్పుడున్న పెద్ద పాలశీతల కేంద్రాన్ని నారాయణఖేడ్‌కు తరలిస్తున్నామని, పాలసేకరణకు ఇది ఎక్కువ సాయపడుతుందని చెప్పారు.

బొగ్గు గనికార్మికుల గృహ నిర్మాణానికి కొత్త పథకం

న్యూఢిల్లీ, మే 16: బొగ్గుగని కార్మికుల గృహనిర్మాణానికిగాను కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నిన్న సరళమైన సబ్సిడీ పథకాన్ని ప్రకటించారు. ఈ కొత్త పథకం త్వరలోనే అమలు చేయబడుతుంది.

మంత్రి పునర్వ్యవస్థీకరింపబడిన బొగ్గు గనుల కార్మిక సంక్షేమనిధి సలహా సంఘం తొలి సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ ప్రామాణిక నిర్మాణ వ్యయంలో 75 శాతం కాని నిజంగా నిర్మాణానికి ఎంత ఖర్చయిందీ అందులో 75 శాతం కాని రెండిటిలో ఏది తక్కువైతే అది సబ్సిడీగా ఇవ్వబడుతుందని, అంటే సబ్సిడీ ఇంటికి సుమారు రు. 5000ల లెక్కన పడుతుందని, ఇంతవరకు ఇచ్చిన సబ్సిడీ రు. 1600 మాత్రమేనని చెప్పారు.

ఈ పథకంలో తీసుకువచ్చిన మరోమార్పు ఏమిటంటే సబ్సిడీ మొత్తంలో 20 శాతం అడ్వాన్సుగా చెల్లింపబడుతుంది. తదుపరి వాయిదాల చెల్లింపు సరళం చేయబడింది.

హౌసింగ్‌బోర్డు, సలహా సంఘం చేసిన సిఫార్సు ప్రాతిపదికపై కొత్త పథకం రూపొందింపబడిందని మంత్రి తెలియజేశారు.

అక్రెడిటెన్సీ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, మే 16: ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలల్లో జరిగిన అక్రెడిటెన్సీ పరీక్షలలో ఈ దిగువ నంబర్లవారు ఉత్తీర్ణులైనారు.

లోయర్ గ్రేడ్

మొదటితరగతి:— ఎవరూ పాస్‌కాలేదు.
రెండవ తరగతి:—
మహబూబ్‌నగర్: 23411, 428.
వనపర్తి: 23467 మాత్రమే.
నల్గొండ: ఎవరూ పాస్‌కాలేదు.
సంగ్యాల: 30171, 76, 78, 79 92.
అనంతపూర్: 30828 49 60.
ప్రొద్దుటూర్: 32753 54 57 58 74 80 85 86 808.
వరంగల్: 35541 78 79 98.
నిజామాబాద్: 36554, 57 58 61 63 64 65 71 72 73 76 77 78 79 81 83 84 90 92 97 98 99 600 01 02 03 04 07 08 11 13.
కరీంనగర్: 37327 మాత్రమే.
ఖమ్మం: 38018 26 36 37 44 45 57 68.
కొత్తగూడెం: 38491 94 513.
హైదరాబాద్: 51207 11 15 17 29 39 40 75 79 302 05 17 19 23 35 38 43 46 48.

హయ్యర్ గ్రేడు

మొదటి తరగతి: ఎవరూ పాస్‌కాలేదు.
రెండవ తరగతి:
మహబూబ్‌నగర్: 23417 18 19 23.
నల్గొండ: 23969 మాత్రమే.
సంగ్యాల: 30188 మాత్రమే.
అనంతపూర్: ఎవరూ పాస్ కాలేదు.
ప్రొద్దుటూర్: 32793, 801 03.
తిరుపతి: 34074 83 94 95.
వరంగల్: ఎవరూ పాస్ కాలేదు.
నిజామాబాద్: ఎవరూ పాస్ కాలేదు.
కరీంనగర్: ఎవరూ పాస్ కాలేదు.
ఖమ్మం: 38107 11.
కొత్తగూడెం: 38490 మాత్రమే.
హైదరాబాదు: 51362 65 66 67.

హిందూ మహాసముద్రంలో స్థావరాలు: చవాన్ విమర్శ

న్యూఢిల్లీ, మే 16: హిందూమహాసముద్రంలో స్థావరాలను సంపాదించుకోవడంగానీ లేదా ఉన్న స్థావరాలను బలపరచుకోవడమో, విస్తరించుకోవడమోగానీ శాంతి పరిరక్షణకు దోహదం చేయవని కాంగ్రెస్ రక్షణ మంత్రి శ్రీ వి. వి. చవాన్ అన్నారు.

అమెరికా జాతీయ ఆయుధాల దృష్ట్యా దీగోగార్షియా స్థావరం అవసరమని అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ చవాన్ పై విధంగా అన్నారు.

హిందూమహాసముద్రాన్ని శాంతి మండలంగా మార్చే ప్రతిపాదన గురించి మాట్లాడుతూ, భారత్ తన ప్రయత్నాన్ని స్పష్టంగాను నిర్మాణాత్మకంగానూ చెప్పివేసిందని, ఈ సందర్భంగా శ్రీ లంక చేసిన ప్రతిపాదనను భారత్ బలపరుస్తున్నదని ఆయన అన్నారు.

18 రోజుల విదేశయాత్ర ముగించుకొని ఢిల్లీ తిరిగి వచ్చినప్పుడు పత్రికాప్రతినిధులు ఆయనను విమానాశ్రయంలో కలుసుకున్నారు. శ్రీ చవాన్ జమైకాలో జరిగిన రామట్టెల్తు ప్రభుత్వాధినేతల సమావేశంలో పాల్గొన్నారు. అక్కడినుంచి మెక్సికో న్యూయార్క్ వెళ్లి భారత్‌కు తిరిగివచ్చారు.

భారత్— అమెరికా సమిష్టి సంఘం పునరుద్ధరణ గురించి ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా, వీసం ఉపసంఘాలైనా పని ప్రారంభించడం అవసరమని తాము న్యూయార్కులో చెప్పామని శ్రీ చవాన్ తెలిపారు. 'సమిష్టి సంఘానికి సరైన సమయం రానీయండి' అన్నారు

జమైకాలో బాంగ్లాదేశ్ నాయకులతో సముద్రజల సరిహద్దుల గురించి చర్చించారా అని ప్రశ్నించగా భారత ఉపఖండంలో మొత్తం పరిస్థితి గురించి స్థూలంగా చర్చించామని, ఏ ఒక్క అంశం గురించి ప్రత్యేకించి చర్చ ఏమీ జరగలేదని ఆయన తెలియజేశారు. దర్యాప్తు ఇప్పట్లో వెళ్లే ఆలోచన ఏమీలేదా, పుస్తదా అని అడగగా లేదనిచెప్పారు.

కాంగ్రెస్‌లో ఇండిపెండెంట్లు ప్రవేశం

చండీఘర్, మే 16: హర్యానా విధాన సభకు చెందిన తొమ్మిది మంది ఇండిపెండెంట్లకు రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీలో ప్రవేశమిచ్చారు.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ యీ విషయం ప్రకటించారు.

వీరు కాంగ్రెస్‌లో ప్రవేశించటంతో 81 మంది సభ్యులు గల రాష్ట్ర శాసన సభలో పార్టీ బలం 52 నుంచి 61కి పెరిగింది.

చిత్ర విచిత్రం:

మంచికి రోజులేనాయి వి!!

శ్రీ ఏ. వి. మెయ్యప్పచెటియార్ తన దగ్గర పనిచేసే స్టూడియో పనివారికు ఎన్నో విధంగా సహాయం చేసారని యున్న నిజాన్ని ఎవరూ కాదనలేరు.

పనివాండ్రకు పెండ్లిండ్లు చేయించారు. పనివాళ్ల పిల్లలకు చదువులు చెప్పించారు. అందరికంటే ముందు జీతాలను పెంచింది కూడా చెట్టియారే.

అట్టి మంచి మనిషికి యిబ్బంది కలిగించడం భావ్యమా అని ఎందరో ఎత్తిస్తున్నారు.

ఇంతవరకు స్టూడియోను విజయవంతంగా నడిపిన చెట్టియార్‌గారు, తీరు మోసిన ఏ. వి. ఎమ్ స్టూడియోను మూసెయ్యడానికి నిర్ణయించుకొన్నారంటే, భరించడాని బాగా కలిగి ఉండాలిగా!

మంచికి రోజులు కావు యిని అనిపిస్తున్నది. తెలుపటే చెట్టియార్‌గారికి ఇలాంటి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఎంత కేర్పడుతుంది.

ఆ స్టూడియోను "గ—డైక్స్"కు ఇవ్వడానికి నిర్ణయించినట్టు వార్త.

ఏ. వి. ఎమ్. చెట్టియార్ ఎంత ఉత్తమ వ్యక్తిని కాస్త ఎర్రం ఇలా పరీక్షించడం న్యాయమా?

—శ్రీనివాస్

రాజకీయ సమస్య

బీర్కూర్ సమస్య

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా వూరిలో ఆసుపత్రి కోసం కొంత ధనం వసూలు అయింది. ఆసుపత్రి మాత్రం లేదు.

టి. రాములు, గాండ్ల, బీసెట్టి కుమారుడు, కిరాణా మర్చంట్, బీర్కూర్, బాన్సువాడ తాలూకా, నిజామాబాదుజిల్లా, పి. కో. 503 521.

కంకుదురు కొరత

మా వూరి నీరూనా ఎన్నులు వెడతాయిగాని వాటివేళలు సరిగ్గా తెలియవు.

మేడూరి సుబ్బారెడ్డి, కంకుదురు, రామభద్రపురం తాలూకా, విశా. గో. జి.

చెర్కుగనుము గ్రంథాలయం

మా వూరి గ్రంథాలయ నిధి, నాకు పత్రికలు రావు.

వంకాయల కృష్ణ వేణి, చెర్కుగనుము అగ్రహారం, వి. గో. జి. పి. కో. 534196

ఆలోచనలు

ఆలోచనలు

హిందీ నేర్చలేదు. వారు రేపు తరగతిలో లక్షరములు నేర్చుకొనుటకు ప్రారంభించిరి. కాని ఆ సంవత్సరం జై— ఆంధ్ర ఉద్యమంవలన వారికి సరి అయిన శిక్షణ పొందలేకపోయిరి. అందులో హిందీ వారమునకు మూడు సీరియడు మాత్రమే నేర్పబడుచున్నది. ఇదియును గాక 1974—75 సంవత్సరము జన వరి నుండి వారికి శిక్షణ సరిగా లేకపోయినది. వారు హిందీ నేర్చుకొనుట 1—వ్వర సంవత్సరము మాత్రమే. అందువలన వారు 10వ తరగతి స్థాయిని అందుకోలేకపోయిరి.

పై కారణముల చేత ఈ సంవత్సరం హిందీలో (పూర్వము ఎస్. ఎస్. ఎల్. సి. లో ఉండిన ప్రకారము) 10 మార్కులు తీసినప్పటికి ఉత్తీర్ణులు అగునటు ఉత్తర్వులను నొసగవలయునని అధికారులను కోరుచున్నాము. ఈ విషయములో ప్రకాశంజిల్ల, గుంటూరు జిల్ల, కృష్ణ జిల్లలోని కొందరు ప్రధానోపాధ్యాయులు కూడా పై అభిప్రాయములతో ఏకీభవించుచున్నారు.

పి. ఎం. సుబ్రహ్మణ్యంపిల్లై, కార్యదర్శి, ప్రకాశంజిల్ల ప్రధానోపాధ్యాయ సంఘము, ప్రెసిడెంటు, జిల్ల టీచర్సు గిల్డ్, ప్రకాశంజిల్ల.

ఆంధ్రోత్సవము

భాగ్యనగర వీధుల సొ
భాగ్య గరిమ చెలువారగ
తెలుగు కళా విలాసమ్ము
వెలుగు రేకెత్త వెలయగ
ఆంధ్ర జన సభా నిలయము
ఆశాంచలముల ప్రకాశను
మావి కొమ్మపై కోయిల
మహాంధ్ర గీతమ్ము పాడ
అలరు గిన్నెలో తుమ్మెద
తెలుగు తేనె అందింపగ
ఎల్ల తెలుగువారి యెదిట
పర్వెత్తూలు పరిమళింప
ఆమనితో చేయి గలిపి
ఆంధ్రోత్సవ మలరాకను
నెయ్యమ్మును పంచుకొనక
తియ్యదనము పెంచుకొనగ
ప్రపంచాంధ్ర జనభారతి
పలికె నాకేరాగ శ్రుతి
కొన్నిన గుమ గుమ లాపుల
పన్నీరము చిలకినటుల
కర్పూరపు పొడి చేర్చిన
గంధసార మలదినటుల
ఉశీరంపు సురటి విసరి
తుషారములు వీచినటుల
ఎల్ల వెన్నెలవలె చల్లని
తెలుగు వెలుగు పులకించెను
తరతరాల చరితకు బం
గరు కోవెల సంతరించి
శతాబ్దాల సంస్కృతికి
రతనాలకుమహాళ్ళు దీర్చి
తెలుగు మహా వైభవమ్ము
దీపించెను నిత్యంతముగ

వేమూగంటి నరసింహాచార్యులు, సిద్దిపేట, మెదక్‌జిల్ల.

స్టేట్ బాంక్ వడ్డీపై పరిమితి అవసరం

హైదరాబాదు, మే 16: స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చే అన్నిరకాల ఋణాలపైన వసూలు చేసే వడ్డీని 14 శాతానికి పరిమితం చేయాలని అఖిల భారత స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా సూపర్వైజింగ్ సిబ్బంది సంఘాధ్యక్షుడు శ్రీ పి. కోటయ్య సూచించారు.

ఈ బాంకు ఇచ్చే అప్పుల మొత్తాలపైన పరిమితులు విధించిన దృష్ట్యా వడ్డీకూడా 14 శాతానికి దాటకుండా చూడడంన్యాయమని ఆయన ఒక పత్రికా ప్రకటనలో అన్నారు. "ఇంతకుముందుపే 13 స్వరశాతం నుంచి వడ్డీని 14 శాతానికి పెంచారు. కానీ వాస్తవానికి 16 శాతం వసూలు చేస్తున్నారు. ఋణాల మొత్తాలపైన పరిమితులు విధించినపుడు వడ్డీని 14 శాతానికి పరిమితం చేయాలి" అని ఆయన వాదించారు.

స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా 310 బాంచిలలో ప్రవేశపెట్టిన చెక్కులకు త్వరగా డబ్బిచ్చే "బెల్లర్‌సిస్టం" నుంచి పత్రాంతానికి 600 బ్రాంచిలకు విస్తరించబడుతుందని ఆయన అన్నారు. 1976లో మరుగు పెయ్యి బ్రాంచిలలో అమలు అవుతుంది.

ఈ బాంకు నుంచి భారాదార్థకు లభించే సౌకర్యాలను మెరుగు చేయడానికి అమలుపరుస్తున్న కృషిని ఆయన వివరిస్తూ ఏరియా బ్రాంచి పద్ధతి గానీ ఉన్న జనరుట్టడానికి పన్నే వ్యవధిని పిడబోలకు చెక్కుల సమాచార వ్యవధిని పని రోజులకు తగ్గించడం మరియు ఉన్నదని స్థానిక కేంద్ర కార్యాలయాలు హైదరాబాద్, లక్నో, బుదనేశ్వర్, గౌహతి, బెంగుళూరులలో కూడా నెలకొల్పనని తమ సంఘం యాజమాన్యాన్ని కోరినదని శ్రీ కోటయ్య చెప్పారు.

బాలకాండం

యామిలాల పద్మనాభశాస్త్రి

26 వ సర్గ

రామాగ్రతరంతీం వేగేన
విక్రాంత మశనీమివ 25
శరేణోరసి చివ్యాధ
సాపపాత మహీతల మ.

పిడుగులాగా గర్జిస్తూ మీద పడుతూన్న తాటకను చూసి రాముడు వజ్రం వంటి బాణాన్ని దానిమీద ప్రయోగించాడు. ఆ బాణం సరాసరి తాటక గుండెలకి తగిలింది. వెంటనే అది కింద పడి కళ్లు మూసేసింది.

(ఇక్కడ 'రామాయణ శిరోమణి' అనే పేరున ఉన్న వ్యాఖ్యానం విషయం వ్రాయవలసినదిగా ఉండడం వల్ల వ్రాస్తున్నాను.

రాముడు తాటకను నెదరించిన్నట్లు బాణములో కొట్టాడు. ఆ దెబ్బకి అది క్రింద పడిపోయింది. అని చెప్పి 'మహాభారతి' అనే భూతాలకి క్రియా రూపానికి ఒక విశిష్టార్థం చెప్పింది. మం—జీవ సన్నిధిని, అర—పాండిత్యం— శివుని సన్నిధిలో పడెను— అని ఆ అర్థం. సామాన్యంగా మహార అంటే మరణించెను— అనే అర్థం....

అగస్త్య శాపంవల్ల రాక్షస జాతి స్త్రీలు చేస్తూన్న జన్మనా యక్షబాధకి చెందినది తాటక. దాని తండ్రి సుదాపి సంపన్నుడు. తండ్రి స్వభావం కొంతైనా మారుతుందని రాదా? యక్షులకు శివుడు పరమదైవం. కనుక తాటకకు శివసన్నిధి ప్రీతి విరుద్ధంకాదు. జీవన్ముక్తి పొందిందన్నమాట. స్త్రీని కనుక రాముడు నిప్పు చంపలేదు. చావు దెబ్బ కొట్టాడు. అంతే. ఇక మళ్లీ ఆ చోటికి వెళ్లకు. ఇంతకుముందు చేసిన చెడు పనులకు ఇది శాస్తి— అని శివుడు తాటకకు హితోపదేశం చేస్తాడు.

పై విషయాన్ని రాముని మాటల లోపల యీ వ్యాఖ్య సమర్థిస్తూ యిలా వ్రాసింది.

'ఇది ఆదది కనక దీనిని చంపడానికి నాకు బుద్ధి పుట్టకుండా ఉన్నది— అనే అర్థం ఇచ్చే పద్యంలో శ్లోక భాగం ఉదహరించింది. దీనికి అసమంజసంగా

'నుంచిస్త్రీ దనుజ ప్రమోదము దితాత్'— నుంచిని భార్య అయిన తాటకను శిక్షించడం వల్ల సంతోషించిన విశ్వామిత్రునివలన— అని అర్థం యిచ్చే శ్లోకం ఒకటి 'బాలమిత్రాలకం నుంచి ఉటంకిస్తూ, 'శిక్షించడం అన్న చంపలేదు. చంపడమే అయితే 'సమన'— అనే పదానికి బదులు 'హనన'— అనే ప్రయోగం ఉంటుంది'— అని వ్రాసింది. అలాగే 'రాసో ద్విర్భావి భవతే'— రాముడు రెండు మాట లాడెను' అని ఇంకొక ఉదాహరణ యిచ్చింది. రాముడికి ఒకే మాట, ఒకే బాణం, ఒకే భార్య అనేది నిత్య ప్రసిద్ధం. దీని సంబంధించి లక్ష్మణునితో అన్నాడు ఆ మాటకి నిరుత్సాహంగా సంస్కరణాలా? అని అర్థం చింది శం పై వ్యాఖ్యా.

సంగిసిన వ్యాఖ్యలలోని అర్థం చెప్పబడింది. ఇదివరకే చెప్పింది. నిజ సన్నిధికి నిల్చిన్నాడు. నిజ సన్నిధికి నిల్చిన్నాడు. నిజ సన్నిధికి నిల్చిన్నాడు

జిల్లా పరిషత్ సభలో అజెండా చింపివేత

మార్కెట్ యార్డుల అభివృద్ధి పథకం

(1 వ పేజీ తరువాయి)

ప్రాంతంలో మార్కెట్ యార్డుల అభివృద్ధికి నిధులను కేటాయించాలని తాను రాయలసీమ అభివృద్ధి సంఘంలో ప్రతిపాదనలు సమర్పించనున్నట్లు కూడా ఆయన చెప్పారు. కర్నూలు మార్కెట్ యార్డు స్థాలు సరి రాబడి సుమారు తొమ్మిది లక్షల రూపాయలని, అదే మార్కెట్ యార్డుకు మాత్రం ఏడాదికి ఆరు లక్షల రూపాయలు మాత్రమే వస్తున్నాయని ఆయన తెలియజేశారు.

ప్రారంభంలో కర్నూలు వ్యవసాయ విపణి సంఘాధ్యక్షుడు శ్రీ బి. జి. ఎల్లయ్య స్వాగతం పలుకుతూ కర్నూలు యార్డును అభివృద్ధి పరచడానికి కేంద్ర నిధుల నుండి రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల రూపాయల నిచ్చిందని చెప్పారు. ప్రపంచ బ్యాంకు సహాయం క్రింద లభించిన రు. 25 లక్షలు కర్నూలు, డోన్, నందికొట్కూరు మార్కెట్ యార్డులను అభివృద్ధి పరచడానికి ఉపయోగింపబడతాయన్ని ఆయన చెప్పారు.

మాజీ మంత్రి శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, ఎం. ఎల్. సి. డెబ్బై నాలుగువేల రూపాయల ఖర్చులో నిర్మింపబడిన వేలం మరియు తూకం వేసే షెడ్డును ఆవిష్కరించారు. కర్నూలు పట్టణాన్ని సకల సౌకర్యాలతో అభివృద్ధి పరచడానికి ఒక బృహత్పథకాన్ని తయారు చేయాలని ఆయన కోరారు.

శ్రీ కె. ఇ. మాదన్న ఎం. ఎల్. సి. మార్కెట్ యార్డులో నలభై ఆరువేల రూపాయల ఖర్చుతో నిర్మింపబడిన ఇంక్ గిడ్డంగిని ఆవిష్కరించారు.

కర్నూలు పట్టణ మాజీ మిల్లర్ల సంఘాధ్యక్షుడు శ్రీ చంద్రకాంత్ షా తమకు కూర్చుని వ్యాపారం చేసుకోవడానికి తగిన వసతి కల్పించాలని కోరారు.

శ్రీ ఆర్. నదాకపరెడ్డి వందన సమర్పణ కావించారు.

మంత్రి శ్రీ మహేంద్రనాథ్ తర్వాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతితాలూకా ప్రధాన కార్యస్థానంలో ఒక మార్కెట్ యార్డు ఉండాలని, ప్రస్తుత మార్కెట్ సంఘాలకు ఎన్నికలు అనుకున్న ప్రకారం జరుగుతాయని చెప్పారు. (స్వ. వి.)

ఎరువుల ధ్వంసం

హైదరాబాదు, మే 16: అనంతపురం స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌వారి గోదామును పిడుగుపాటుకు గురిఅయిన కారణంగా మొత్తం సుమారు పెద్ద మొత్తంలో ఎరువుల నిల్వలు ధ్వంసమై పోయాయి. [illegible] ఎంతవరకు వుంటుందో [illegible] అధికారులు వెయ్యవలసివుంది.

ఉపాధ్యాయుల ధర్నా

కర్నూలు, మే 16 ము నిసిపాలిటీ స్వాధీనం చేసుకున్న పాఠశాలలో ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఆదేశం ప్రకారం జీతభత్యాలు మే 22 లోగా ఏర్పాటు చెయ్యకపోతే 23 వ తేదీన కమీషనర్ కార్యాలయముందు ధర్నా జరుపుతామని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం, కర్నూలు పట్టణ విభాగం ఒక నోటీసు ఇచ్చింది.

కార్యదర్శి శ్రీ కె. నాగన్న మాట్లాడుతూ 1958 నవంబరునుంచి నొక్కుతూ వస్తున్న ఉపాధ్యాయులకు ఈ స్కేళ్ళు అమలుపరచివలసి వుందని చెప్పారు.

హంగరీ ప్రధాని పదవీ విరమణ

బుడాపెస్ట్, మే 16: హంగరీ ప్రధాని జానోఫాక్సు ఆయన కోర్కెపై ఆ పదవి నుంచి విడుదల చేయడం జరిగినట్లు ఇక్కడ ప్రకటించబడింది.

నిజాంపట్నంలో వింత శిశువు

నిజాంపట్నం, మే 16: 35 సంవత్సరాల వయస్సుగల ఒక స్త్రీ నిన్న ఇక్కడి కింగ్‌జార్జి ఆసుపత్రిలో ఒక వింత శిశువును కన్నది. ఈ శిశువుకు రెండుతలలు, నూనూగు వేలుంటాయి వున్నాయి. బరువేతికి 10 నెలున్నాయి. బరువు 8 పౌండు 13 అవున్సులుంది. పుట్టిన అరగంటకే మరణించింది.

నమూనా అవడానికి చాలా కష్టమైనదని ఈ ఆసుపత్రి చరిత్రలో కట్టి వింత సంఘటన ఎప్పుడూ జరగలేదని డాక్టరు చెప్పారు. ఆ శిశువు శవాన్ని ఇక్కడి ఆంధ్రవైద్య కళాశాలలో అప్పగిస్తారు.

ఈ శిశువు తల్లి పేరు ముత్యాలమ్మ. ఆమెకి ఇంటికుముందు ముగ్గురు పిల్లలు వున్నారు. ప్రసవం కష్టం అయినప్పటికీ ఆమె ఆరోగ్యం బాగానే వున్నది.

వడదెబ్బతో మృతి

బూర్గంపాడు, మే 15: కొండాయిగూడెంనుంచి బూర్గంపాడు వచ్చిన కురిచేటి రామకుమార్ అనే వ్యక్తి 11 వ తేదీన వడదెబ్బతగిలి మరణించాడు.

20 కోట్ల ఏళ్లనాటి అడవి జంతువు పుర్రె లభ్యం

పుష్పందువలన ఆంధ్రప్రదేశ్ చేసిన అభ్యర్థనను అనుసరించి ఒరిస్సా ఈ నిర్ణయం చేసింది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, మరొక 600 మెగావాట్ల విద్యుత్ కూడా సరఫరా చేయమని ఒరిస్సాను మళ్లీ కోరామని అన్నారు. అప్పటికి పరిస్థితి కొంత సంతృప్తికరంగా మెరుగు కావచ్చునని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

అదనపు 60 మెగా వాట్లకుకూడా ఒరిస్సా ఒప్పుకున్నట్లేనని, అయితే ధర విషయం వారు ప్రస్తావించగా, దానిని ఏదో విధంగా పరిష్కరించుకోవచ్చునని, అదలా వుంచి సరఫరా ముందు ప్రారంభించమని, రాష్ట్ర ఆ ధరనే ఈ మారుకూడా ఇవ్వగలమని రాష్ట్ర విద్యుత్మండలి చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రికి పదిరి పెట్టినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. ఆయన ఏ ధర నిర్ణయిస్తే ఆ ధర చెల్లిస్తామని శ్రీ వెంగళరావు విలేఖరులతో అన్నారు.

సమయం ఇందులో తగాదా ఏమీ వుండబోదనీ, ఒరిస్సానుంచి ఆ 60 మెగావాట్ల విద్యుత్ కూడా వస్తుందని ఆయన అన్నారు.

సూపర్ థర్మల్ స్టేషన్లను పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే పక్షంలో ఆంధ్ర ప్రదేశ్‌కు తప్పనిసరిగా ఒక కేంద్రం వస్తుందని ముఖ్యమంత్రి గట్టి విశ్వాసంతో వున్నారు. ఆంధ్రప్రదేశ్ పుష్కలంగా బొగ్గు నిల్వలుగల రాష్ట్రం గనుక ఆ రాష్ట్రాన్ని విస్మరించి, వేరు రాష్ట్రంలో ఈ కేంద్రాన్ని నెలకొల్పితే అయ్యే అధిక భర్చు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర కోర్కెను త్రోసివేయదని ఆయన అ[illegible]

ధరలు తిరి

సికిందరాబాదు - ఘటకేసర్ పాసింజరు పొడిగింపు

సికిందరాబాదు, మే 16: సికిందరాబాదు ఘటకేసర్ పాసింజరు బండిని నేటి నుంచి భోంగిరివరకు పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రజాసంబంధాల అధికారి ఒక ప్రకటనలో తెలియచేస్తున్నారు. ఇది సికిందరాబాదులో సాయంత్రం 5.40 కి బయలు దేరి రాత్రి 7.12కు భోంగిరి చేరుతుంది. తిరుగుప్రయాణంలో భోంగిరిలో రాత్రి 8.10 కి బయలు దేరి 10.35 కు ఇక్కడికి వస్తుంది.

ఆంధ్రగవర్నరుగా పదవీస్వీకారం

యేనానే నిన్న యిక్కడి ,,ఇండియాహౌస్‌ను రాజభవన్‌గా మార్చారు. సిక్కిమ్‌లో ఆఖరి భారత రాజకీయాధికారిగా పనిచేసిన శ్రీ గుర్దచన్‌సింగ్ నిన్నటి గాంగ్‌టక్ నుండి బయలు దేరారు.

రాజభవన్ 6000 అడుగుల ఎత్తున్న మినీమినారాడే ఆకుపచ్చని కొండల మధ్య [illegible] నుంచి రాజభవన్‌నుండి చూస్తే, సిక్కిమ్

మద్రాసుకు సోమశిల నీరు: శ్రీనివాసులు రెడ్డి విమర్శ

కోట, మే 16: సోమశిల ప్రాజెక్టు నుంచి మద్రాసు నగరానికి నీటిని ఇస్తామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చేసిన వాగ్దానంపై శాసనసభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటన చేస్తూ, "సోమశిల ప్రాజెక్టు నీటిని నెల్లూరుజిల్లా మెట్ట ప్రాంతాలకు కోరినప్పుడు ప్రజలను నిరాశపరచి ఇప్పుడు అదే నీటిని మద్రాసు నగరానికి ఇస్తామని చేసిన ముఖ్యమంత్రి వాగ్దానంలో అవుచిత్యం ఆలోచింపవలసివుంది. నెల్లూరుజిల్లాలో పైరు పంటలకు సోమశిల నీరు పూర్తిగా సరిపోదు. ఈ చాలీచాలని నీటిని మద్రాసుకు ఎలా ఇవ్వగలుతారు?" అని ఆయన ఈ ప్రకటనలో ప్రశ్నించారు.

కృష్ణా — పెన్నార్ ప్రాజెక్టు నుంచి నెల్లూరు మెరక ప్రాంతాలకు నీటిని సప్లయి చెయ్యాలనే పథకం ఒకటి వుంది. అది పాట్టి శ్రీరాములు గారి మరణంతో పుల్‌స్టాప్ పడింది. ఆ తర్వాత ఆంధ్రరాష్ట్ర ప్రజలు ఆ నీటిని మద్రాసు నగరానికి తరలించడంపై ఆందోళన చెలిబుచ్చారు. ఆంధ్ర ప్రాంతంవారి సుఖం కోసం నెల్లూరు ప్రజలు ఈ నీటిని పూర్తిగా త్యాగం చెయ్యవలసి వచ్చింది.

ఇప్పుడు ముఖ్యమంత్రి సోమశిలప్రాజెక్టు నుంచి గొట్టాల ద్వారా మద్రాసుకు నీటిని సప్లయి చెయ్యాలని చూస్తున్నారు. ఈ పైపుల నిర్మాణానికి అలమటిస్తున్న నెల్లూరు మెట్ట ప్రాంతం మీదుగా వెళ్తాయి. ఈ కేంద్రాల్లో నీటి సరఫరా మెరుగుపరచకపోతే ప్రజలు ఈ గొట్టాలను పగలగొట్టే అవకాశం వుందని ముఖ్యమంత్రిని హెచ్చరిస్తున్నాను.

కృష్ణా నదీ జలాల వివాదం సంఘం తగాదా తీరిపోయింది. శ్రీశైలం నుంచి కుందూరు నది ద్వారా కృష్ణానదీ జలాలను సోమశిల ప్రాజెక్టువరకు పంపించవచ్చు. ఈ నీటివల్ల అటు మద్రాసుకీ ఇటు నెల్లూరు మెట్ట ప్రాంతాల వారికీ మేలు జరుగుతుంది.

నెల్లూరుజిల్లాలో ప్రజలు నీళ్ళులేక అలమటిస్తూ వుండగా— ఆ ప్రాంతంనుంచి వున్న నీటిని కాస్తా మద్రాసుకు తరలించడం భావ్యం కాదు. ఈ విషయంలో ముఖ్యమంత్రి పునర్నిర్ణయం తీసుకోవాలని సోషలిస్ట్ డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ శ్రీనివాసులు రెడ్డి ఈ ప్రకటన ద్వారా తెలియపరుస్తున్నారు.

ఫోర్డ్ చర్యవల్ల అమెరికాకు ఎదురుకానున్న చిక్కులు

న్యూయార్క్, మే 16: కాంబోడియా స్వాధీనం చేసుకున్న మాయా గుయెజ నౌకను, సిబ్బందిని తిరిగి స్వాధీనం చేసుకోడానికి అమెరికా తీసుకున్న చర్యవల్ల దేశంలో ఫోర్డ్ ప్రభుత్వం పట్ల పెరిగినప్పటికీ దీనివల్ల తాయ్‌లాండ్‌లోనూ ఫిలిప్పీన్స్‌లోనూ ఉన్న అమెరికన్ సేనలను అక్కడి నుంచి ఉపసంహరించాలన్న కోరిక బలపడవచ్చునని బాగా ఉన్నతస్థాయిలో సంబంధాలుగల అమెరికన్ వర్గాలు భావిస్తున్నాయి.

అమెరికాలో మాత్రం ఫోర్డ్‌ను ఇటు రిపబ్లికన్లు, అటు డెమొక్రాట్లు గూడా ప్రశంసిస్తున్నారు. వియత్నాంలోనూ, కాంబోడియాలోనూ సంభవించిన పరాజయాల వల్ల పోయిన అమెరికా ప్రతిష్ఠ ఈ చర్యతో కొంతవరకు నిలబడినదని రిపబ్లికన్లు పొగిడారు.

అయితే కొందరు డెమొక్రాట్‌లుమాత్రం మెరైన్‌లను ఉపయోగించకుండా వుంటే బాగుండేదేమో, అసలు ప్రభుత్వం ప్రతిష్ఠని పెంచడానికే ఈ సైనిక కార్యకలాపాలు ప్రారంభించారేమో అంటున్నారు. అయితే వారిలో గూడా అధిక సంఖ్యాకులు శ్రీ ఫోర్డ్ చర్యను, చర్య తీసుకునేముందు కాంగ్రెసుతో సంప్రదింపులు జరపడంలో ఆయన అవలంబించిన పద్ధతిని సమర్థిస్తున్నారు.

అయితే అమెరికన్ మెరైన్‌లను హఠాత్తుగా తీసుకువచ్చి తాయ్‌లాండ్‌లో దింపి నడుపువల్ల, తాయ్ అధికారులకు అమెరికా మీద కోపం వచ్చినట్లే కనిపిస్తోంది. తాయ్‌లాండ్ ప్రభుత్వంలో కమీనం సంప్రదింపులైనా జరపకుండా వారిని తీసుకువచ్చి దింపెయ్యడం వారికి మరింత కోపకారణమైంది. ఈ చర్య తాయ్ సార్వభౌమాధికారాన్ని ధిక్కరించే చర్య అని వారు అంటున్నారు.

అయితే అమెరికా ముందే ఇదంతా వూహించే ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. అప్పుడే తాయ్ ప్రభుత్వం అమెరికాసేనలను ఉపసంహరించమని అడుగుతోంది. కాంబోడియాలో, వియత్నాంలో సంభవించిన పరిణామాల దృష్ట్యా ఆ దేశాల కొత్త పాలకులతో సయోధ్య పెట్టుకోవడం తన భవిష్యత్తుకు భద్రతకు మంచిదని తాయ్‌లాండ్ భావిస్తోంది.

పిలిప్పీన్స్ అధ్యక్షుడు అప్పుడే అమెరికా పట్ల అనుసరించే విధానాన్ని అంచనా వేయడానికి, అమెరికన్ సైన్యాలను వుండనివ్వాలా అక్కరలేదా అనే విషయాన్ని పరిశీలించడానికి ఒక ఉన్నతస్థాయి సంఘాన్ని నియమించారు. అమెరికా సేనలను ఉపసంహరించాలని వాదించేవారికి ఇప్పుడు తాయ్‌లాండ్‌లో మెరైన్‌లను దించడం వల్ల బలం చేకూరుతోందని అమెరికన్ వర్గాలు భావిస్తున్నాయి.

ఇది ఇలా వుండగా ఈ సంఘటనవల్ల అమెరికా— తాయ్‌లాండ్ సంబంధాలను సరిక్షీంచుకోవలసిన పరిస్థితి ఏర్పడినదని తాయ్ విదేశాంగ కుక్రిట్ ప్రమోజ్ అన్నారు. తాము వివిధ చర్యల గురించి ఆలోచిస్తున్నామని, సంబంధాలు పూర్తిగా తెగతెంపులు చేసుకోకుండా ఏదో ఒక చర్య తీసుకుంటామని ఆయన చెప్పారు. అయితే తాము ఇందుకు ఏదో ఒకటి చేసి తీరవలసివున్నదని, మామూలూగా వూరుకోలేమని శ్రీ కుక్రిట్ అన్నారు.

మాయాగుయెజ నౌక గూడచారి వార్యకలాపాలు నిర్వహించినప్పటికీ, తాము ఉదారంగా దాన్ని విడిచిపెట్టామని కాంబోడియా చెప్పతోంది. ఆ నౌకను పట్టుకున్న అనంతరం అమెరికా తీసుకున్న చర్యలు అవమానకర చర్యలని కాంబోడియా అభివర్ణించింది.

21 మంది అభ్యర్థుల నామినేషన్‌లు తిరస్కృతి

అహమ్మదాబాద్, మే 16: గుజరాత్ శాసన సభకు ఇబరకాంత జిల్లాలోని బాయల్ నియోజకవర్గంనుండి పోటికి నిలిచిన కాంగ్రెసు అధికార అభ్యర్థి శ్రీ కనూభాయ్ ఎం. పటేల్ నామినేషన్ పత్రము సిన్న తిరస్కరింపబడింది.

ఈసారి లోకసభా మొత్తం 21 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలు, నిన్న నామినేషన్ పత్రాల పరిశీలన సందర్భంగా తిరస్కరింపబడినవి.

గుంటూరులో నిరాటంకంగా ప్రత్తి కొనుగోలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 15: దేశంలోనూ, రాష్ట్రంలోను నెలవున్న ప్రత్తి కొనుగోలుకు భారత ప్రత్తి సంస్థ సిద్ధం తగినంతగా నిధులు లేకపోవడం యిబ్బంది పుట్టిస్తున్నట్లు పత్రికలలో వెలువడిన వార్తలు గురించి ఇక్కడి అధికార వర్గాలలో విచారించగా గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించినంత వరకు ప్రత్తి కొనుగోలుకు ఆగిత్కపు ఆటంకాలు మీలేవని తెలియవచ్చింది. ఈ 2 జిల్లాలలో రైతులు తెస్తున్న ప్రత్తి యావత్తు మార్కెట్టు రేటుకు ప్రత్తిసంస్థ కొనుగోలు చేస్తున్నది. ప్రస్తుతం ఎస్. వి. యు 5 రకం మాత్రమే కొనుగోలు చెయ్యబడుతున్నది. దీనికి ప్రస్తుతపు మార్కెటు రేటు క్వింటాలు 331—332 రూపాయలు వుంటున్నది.

మదరాస్, మే 16: తమిళనాడులో అన్నిపర్యాల పరిశ్రమలకు, వాణిజ్య సంస్థలకు విద్యుచ్ఛక్తి కోత 75 శాతంనుంచి 60శాతానికి తగ్గించబడింది.

అర్చకులు, దేవాలయసిబ్బందికి స్వయంఉపాధికల్పనపథకాలు

హైదరాబాద్, మే 15: అర్చకులకు రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో స్వల్ప వేతనాలపై పని చేసే సిబ్బందికి స్వయంఉపాధి పథకాల అమలు చేసే కార్యక్రమాన్ని దేవాదాయశాఖ ఆమోదించింది. ఈ సందర్భంలో బాంకు ఋణాలు యిప్పించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేసింది.

దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ కె. పురుషోత్తం నాయుడు ఎ. ఎన్. ఎన్. విలేకరితో మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరల్ పెరిగిన దుష్ప్రభావం, వేలాది అర్చకులు, స్వల్ప వేతనాలు కలవారికి జీవనం దుర్భరమవుతున్నదని అన్నారు. స్వయం ఉపాధి కల్పన పథకం కింద ఈ అర్చకులు ఇతర సిబ్బంది దేవాలయానికి సమీపవస్తువులు విక్రయం చేయడానికి పథకం రూపొందించారు. దేవాలయ భూములను వారు కౌలుగాయల చెంపకానికి ఉపయోగించుకునే నీలు కల్పించ బడుతుంది.

దేవాలయాల నిధులు బ్యాంకులలో డిపాజిట్‌చేయబడుతున్నందున అవే బ్యాంకులనుండి దేవాలయాల పూజలో ఉద్యోగులు ఋణంతీసుకునే ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ పురుషోత్తం నాయుడు వివరించారు. స్వయం ఉపాధిపథకారే క్రింద గల సిబ్బంది నుండి దేవస్థానం వారే రోజూ ఋణం వాయిదాలను వసూలు చేసి బ్యాంకుకు జమ కడతారు. ఈ సందర్భంలో సిబ్బంది తమ సమస్యలను, దేవాదాయశాఖకు సమర్పించుకోవలసి వుంటుంది.

వ్యాసరచన పోటీ

నిజామాబాదు, మే 16: స్థానిక అభ్యుదయ సాధన సంఘం 'సాంఘిక అసమానతలు తొలగించడంలో యువతరం పాత్ర' అనే విషయంపై వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నారు. వ్యాసాలు జూన్ 15లోగా సెక్రటరీ పేర పంపించాలి.

విమానసర్వీసులపునరుద్ధరణకై భారత్ - పాకిస్తాన్ చర్చలు

న్యూఢిల్లీ, మే 16: అంతర్జాతీయ పౌరవిమానాల సంస్థ మంటంపై కేసుల పరిష్కారానికి ఆ రీత్యా పాకిస్తాన్ భారత దేశాలు ఒక దేశం మీదుగా ఇంకో దేశపు విమానాలు పోయేటానికి వీలు కలిగే ఒప్పందము చేసుకొనటానికి దారితీసే పథకం ఒకటి తయారు చాగల సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన సంభాషణలు బరోసేందుకు నిన్న లిక్కడికి వచ్చిన పాక్ విదేశాంగ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్‌తో ఈ ఉదయం రెండున్నర గంటల సేపు చర్చలు జరిపారు. తర్వాత విదేశాంగమంత్రి శ్రీ చవాన్‌సుకు డా కలుసుకుని ఒక అరగంటసేపు సంభాషించారు. ఆ తర్వాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉభయపక్షాలూ ఒప్పందం కుదుర్చుకోవటానికి శ్రద్ధతో కృషిచేస్తున్నాయన్నారు.

భారత్— పాకిస్తాన్‌ల మధ్య నిన్న ఉన్నతస్థాయి చర్చలు ప్రారంభమైనాయి. ఉభయదేశాల మధ్య సంబంధాలను మామూలు స్థితికి తీసుకువచ్చే కార్యక్రమాన్ని కొనసాగించాలన్న కృతనిశ్చయాన్ని ఈ చర్చల సందర్భంగా ఇరుపక్షాలవారూ వ్యక్తం చేశారు.

పౌరవిమానయాన సంబంధాలను పునరుద్ధరించే విషయం గురించి మొదట చర్చలు ప్రారంభించారు. ఉభయులకూ ప్రయోజనకరమైన ప్రతి విషయం గురించి ఈ సమావేశాలలో చర్చించగలమని పాక్ విదేశాంగశాఖ కార్యదర్శి ఆగాహా షాహి చెప్పారు. అంతర్జాతీయ పౌర విమానయానసంస్థ యందున్న పాకిస్తాన్, భారత్ కేసుల గురించి గూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది.

మొదటి విడత చర్చలు నిన్న సాయంత్రం గంటసేపు జరిగాయి. ఈ చర్చలలోనే పౌర విమానయానానికి, సంబంధించిన విషయాలను పరిశీలించడానికిగాను ఉభయదేశాల ప్రతినిధి బృందాలూ కలిసి ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేశాయి. ఆ సంఘాలు వివిధ అంశాల గురించి డివిడిగా వివరంగా చర్చలు ప్రారంభించాయి.

సోయిన సంవత్సరం నవంబరులో ఇస్లామాబాద్‌లో ఈ సమస్యల పరిష్కారానికి చర్చలు జరిగాయి. గానీ అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ముందున్న కేసులను ఉపసంహరించుకుని పరస్పర చర్చల ద్వారా వాటి పరిష్కారం చేసుకోవలసి భారత్ చేసిన సూచనను పాకిస్తాన్ అంగీకరించకపోవడంతో ఆ చర్చలు విఫలమైనాయి. ఇప్పుడు అదే సమస్యగురించి చర్చించడానికి పాకిస్తాన్ అంగీకరించడంతో ఏదో ఒకవిధంగా పరిష్కారం చేసుకుందామనే దోరణికి పాకిస్తాన్ దిగివచ్చినట్లే, నడిపిస్తాందనిపరిశీలకులుభావిస్తున్నారు.

హరిజనులకు ఇళ్ల స్థలాలు

కర్నూలు, మే 16: హరిజనులకు గిరిజనులకు ఇళ్లస్థలాల పట్టాలు ఇవడమే కాకుండా, భూపరిమితి చట్టం అమలు తరువాత భూమిని కూడా ప్రభుత్వం పంచుతుందని మాజీ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. శ్రీపతిరావు పేటలో హరిజనులకు ఇళ్లపట్టాలు ఇస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇళ్ల స్థలాలను అమ్మకం గాని, తనఖా పెట్టడంగాని చెయ్యకూడదని ఆయన సలహా ఇచ్చారు. రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ హెచ్. సరసప్ప హరిజనులకు 56 పట్టాలు ఇచ్చారు. రఘుస్వామి డిప్రసంగించారు. శ్రీ శివారెడ్డి వందన సమర్పణ చేశారు. (స్వ వి)

ఆంధ్రప్రదేశ్ పాత కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ సుబ్బారెడ్డి ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు మే 15: ఆంధ్రప్రదేశ్ పాత కాంగ్రెసు అధ్యక్షుడైన శ్రీ ఎన్. యు. ఆర్. జి. నరసింహారావు, పార్టీకి రాజీనామా ఇచ్చిన కారణంగా ఆయన స్థానంలో శ్రీ భామిరెడ్డి సుబ్బారెడ్డిని అధ్యక్షులుగా ఎన్నుకుంటూ 11వ తేదీన ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ పాత కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించబడింది. ఈ సమావేశానికి శ్రీ సీకా నరసయ్య అధ్యక్షత వహించారు.

కొత్త అధ్యక్షుడు శ్రీ సుబ్బారెడ్డి అఖిల భారత సంస్థా కాంగ్రెసు కమిటీచే యమింపబడిన సబ్ కమిటీ సభ్యులైన శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీ గురుపాదస్వామి, శ్రీ పి. రామచంద్రన్‌గారలను శ్రీ అశోక్ మెహతాను కలుసుకుని, 15 రోజుల లోపల రాష్ట్ర సంస్థ వ్యవహారాలను పటిష్టం చేయాలని కోరుతూ, అందుకు సర్వాధికారాలు యిస్తూ సమావేశంలో మరొక తీర్మానం ఆమోదించబడింది.

గుజరాత్ ఎన్నికలలో పాత కాంగ్రెసు తరపున ప్రచారం చేసిన ఆంధ్రప్రదేశ్ బృందంలో శ్రీ భామిరెడ్డి సుబ్బారెడ్డి, శ్రీ కె. ఆర్. డబ్ల్యు. జయరాజు మొదలైనవారు ఉండగలరు.

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, మే 16:— యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ ఆమ్మకపు, కొమగోలు ధరలు ఇలా వున్నవి: రు. 10 -85. రు. 7 -55.

మచిలీపట్నం బాపట్ల సబ్ కోర్టులో

S. C. 94 of 73

వాది: కారుమూరి పాపయ్యతరావు

తరువాత 3. పెదపలి చిట్టిరాజు తండ్రి:
5. ,, కనకరాజు మృత్యుంజయ
7. ,, జాస్తీరాణి
పరపు జాస్తీమృత్యుంజయ —ప్రతివాదులు

నోటీసు

వాది: పై నెంబరు దావా బాకీ రాబట్టుకొనుటకు దాఖలు చేయగా దావా నోటీసులు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసుద్వారా జారీఅగుటకు ది. 19—6—75కు వాయిదా వేసినారు. కావ ఆక్షేపణలు వున్నయెడల పై కోర్టువారి ఎదుట ఉదయం 10 గంటలకు హాజరై తెలుపుకొనేది. అంబటి రామకోటేశ్వరరావు.

వాది తరపు అడ్వకేటు,

ప్రకటన

మీ పిల్లలలోనే వుజ్వల భవిష్యత్తును పొందగలరు. మీరు పూర్తి కాలపు/ విరామం వుద్యోగంకోసం కష్టపడ్తే ఏజంటుగా మీ ప్రాంతాలలో వుద్యోగ ప్రయత్నంలో వున్నారా? అయితే పూర్తి వివరాలకోసం స్వంత చిరునామా గల కవరును పంపండి. నెలకు రు. 600 లు సంపాదించడ మేలగా ? ప్రత్యేక శిక్షణ విద్యార్హత అవసరం లేదు. మీ రిజ్యు నిక్కులు పదిలంచుకోండి. స్త్రీ పురుషులు లేదర్లైనా, యోగ్యులై యుంటే వుద్యోగం గ్యారంటీ. బాక్సు నెం.1000 C/o ఆంధ్రపత్రిక, విజయవాడ— 3.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశు సంవర్ధక శాఖ, హైదరాబాదు

టెండరు నోటిఫికేషన్

1.	అయిటమయొక్క పేరు:	హాట్ ఎయిర్ వోవెన్సు, బ్రెస్టెనెస్, నర్సింగు కేట్స్, బుల్ ఎక్సర్‌సైజు రింగ్సు, వ్యాధిని తెల్పు పి. హెచ్, సీలర్లు, పరికరములు ఫోటో ఎలక్ట్రిక్ కెలోరీ మీటర్, సిసిసర్ బాలెన్సు డాప్ కిట్టర్స్, స్ప్రేయర్లు, సప్లయి చేయుటకు.
2.	కాంట్రాక్టు కాలము	తేదీ 1—7—75 నుండి 31—4—76 వరకు
3.	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	రూ. 5—15.
4.	ఎర్నెస్టు డిపాజిట్	రూ. 1000—
5.	టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ	తేదీ. 18—6—1975 మ. 2 గం. వరకు.
6.	టెండర్లు తెరుచు తేదీ మరియు సమయం.	తేదీ 18—6—75 మ. 2—30 గం.

టెండరు ఫారములు యితరులకు మార్చుకూడదు. టెండరు డాక్యుమెంట్లు మరియు కావలసిన సామగ్రియొక్క యితర వివరములను డైరెక్టర్ పశు సంవర్ధకశాఖ, ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్—4 వారినుండి లాభముగానగాని, మనియార్డరుగానగాని చెల్లించి ఆఫీసు పని చేయు కాలమునందు పొందవచ్చును. పశు సంవర్ధక డైరెక్టరు ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ వారు పనిని టెండరును అంగీకరించుటకు బద్దులవారు. మరియు ఏ ఒక్క టెండరునైనా లేక అన్ని టెండర్లను తిరస్కరించుటకు లేక పాక్షికముగా ఏ ఒక్క టెండరును లేక ఎక్కువ టెండర్లను ఏ కారణము తెలుపకనే అంగీకరించు అధికారమును రిజర్వు చేసికొనియున్నారు. టెండర్లు అందుకొనకపోవుటకు పశు సంవర్ధకశాఖ డైరెక్టరు నిమిత్రం బాధ్యులుకారు.

(సం) బి. ఏ. షిరాజి,
డైరెక్టరు, పశు సంవర్ధక శాఖ.

మీ ఎంట్రీలను వెంటనే పంపించండి!
'హార్లిక్స్ రజతోత్సవ పోటీ'లో పాల్గొనండి
ఒక లక్ష రూపాయలకి పైగా బహుమతులు
మిగతా వివరాలకోసం మీ డీలర్లను సంప్రదించండి.
దీనిలో ఆరోగ్యముంది.
హార్లిక్స్
మంచి పుష్టికరమైనది
హార్లిక్స్ రజతోత్సవ పోటీ మార్కు
Horlicks

టెక్స్‌మో
మోటార్. పంపు సెట్లు
మోనోబ్లాక్ సెట్లు
TEXMO
టెక్స్‌మో ఇండస్ట్రీస్
జ్ఞానాంబికా ఇంక్లేవ్ • కోయంబత్తూరు 641029
4-3-129 హిల్‌స్ట్రీట్, సికింద్రాబాద్-500003
VSR-TI.701.TE

2 వ వారం
విజయవాడ శేషమహల్ [A.C.]
వైజాగ్ గీత్ [A.C.]
గుంటూరు విటిఆర్ కృష్ణా
చూసినవారంతా శభాష్! అంటున్నారు!
మహిత్తర నిర్మాత
పంజాబ్ కుమార్ కృత
గుల్జార్
ఆంధీ
నిర్మాత వేణు ఎం. ప్రసాద్
సంగీతం R.D. బర్మన్
కలర్
BOBBY
పెరైటీ పిక్చర్స్ రిలీజ్

నేడే విడుదల!
దివ్యతారల అభినయం తో
తారకరామ పిక్చర్స్ వారి
భలే తమ్ముడు
దర్శకత్వం
జి.ఎస్. భాస్కరరావు
నిర్మాత
ఎ. పుండరీకయ్య
విజయవాడ: శ్రీలక్ష్మి టాకీస్‌లో
విశాఖ: వినోదా టాకీస్‌లో
పిక్చర్ ప్యాలెస్, ఏలూరు... కేసరి పిక్చర్ ప్యాలెస్
కేంద్రములలో,
... మోహన్‌దాస్
... శ్రీ మారుతీలో

యుగోస్లావ్ సహకారంతో రాష్ట్రంలో తోళ్లశుద్ధి కర్మాగారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 16: యుగోస్లావియా లక్ష్మిక, సాంకేతిక సహకారంతో రాష్ట్రంలో తోళ్ల శుద్ధి కర్మాగారం స్థాపించడానికి అవకాశాలు పరిశీలిస్తున్నారు.

మద్రాసులోని యుగోస్లావియా వాణిజ్య కమిషనర్ శ్రీ పెరాడినోవిచ్ ఇటీవల ఇక్కడకు వచ్చినప్పుడు పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డితో జరిపిన చర్చలలో ఈ విషయం చెప్పబడింది. శ్రీ పెరాడినోవిచ్ శ్రీ జనారెడ్డితో ఎగుమతి, దిగుమతులకు గల అవకాశాలను గురించి కూడా చర్చించినట్లు అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఉదయం సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

రూపాయి విలువ తగ్గడం వల్ల, యుగోస్లావియాకు భారతదేశం నెత్తించవలసిన ఋణ బకాయిలను ఇక్కడ నుండి వస్తువుల ఎగుమతి ద్వారా భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

కేంద్ర ప్రభుత్వం యుగోస్లావియాకు ఎగుమతి చేయతగు వస్తువుల జాబితాను తయారు చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ నుండి యుగోస్లావియాకు ఎగుమతి చేయడానికి అవకాశాలు కల వస్తువులను కూడా ఆ జాబితాలో చేరుస్తున్నట్లు అధికార ప్రతినిధి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌నుండి తాము దిగుమతి చేసుకోడానికి సిద్ధంగా వున్న వస్తువుల గురించి వాణిజ్య కమిషనర్ రాష్ట్ర పరిశ్రమల మంత్రితో సంప్రతించారు.

మద్రాస్‌లోని తోళ్ల శుద్ధి కర్మాగారం యుగోస్లావియా సహకారంతో నెలకొల్పబడింది. అటువంటి కర్మాగారాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పడానికి, సాంకేతిక, ఆర్థిక సహాయాలను అందచేసే సిద్ధాన్ని తన ప్రభుత్వం ఆలోచించగలదని శ్రీ పెరాడినోవిచ్ శ్రీ జనారెడ్డితో జరిపిన చర్చలలో సూచించినట్లు తెలుస్తోంది.

ఎగుమతుల ప్రాతిపదికపై ఆంధ్రప్రదేశ్‌లో ఆహార వస్తువులను తయారు చేసే కర్మాగారాల స్థాపనకు కూడా యుగోస్లావియా సహకరించగలదని శ్రీ పెరాడినోవిచ్ సూచించినట్లు అధికార ప్రతినిధి తెల్పారు.

యుగోస్లావియా సాలీనా సరాసరిమీద 55 లక్షల రూపాయల విలువగల తోలు వస్తువులను దిగుమతి చేసుకుంటున్నదని, అందులో తోలు వస్తువులను ఆంధ్రప్రదేశ్ నుండి కూడా దిగుమతి చేసుకోడానికి ఆసక్తి చూపుతున్నది.

రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డి వచ్చే నెల మధ్యలో మద్రాసు వెళ్లినప్పుడు ఈ విషయంలో సమగ్రమైన సంప్రతింపులు జరుగుతాయి.

హుజూరాబాద్‌లో శివాజీ యువజన సంఘం స్థాపన

హుజూరాబాద్, మే 14: స్థానిక సంఘటిత యువకులు శివాజీ యువజన సంఘాన్ని స్థాపించారు. సమితి అధ్యక్షులు శ్రీ కె. రాయిరెడ్డి ఈ సంఘానికి ప్రారంభోత్సవం చేశారు. సమావేశానికి శ్రీ బి. భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు.

బ్యాంకులలో నీటి వసతి గురించి శ్రీ పి. రాఘవులు ప్రసంగించారు. శ్రీ ఎ. భిక్షపతి సమితి అధ్యక్షులకు మిఠాయి పంపిణీ చేశారు.

గ్రామాభివృద్ధికి యువకులు చేపట్టిన కార్యక్రమాలను శ్రీ రాయిరెడ్డి వివరించారు. సమితి విస్తరణాధికారి శ్రీ జి. నిర్మల్ రెడ్డి, శ్రీ కొత్త రాజిరెడ్డి ప్రసంగించారు.

మురికివాడల నిర్మూలనకు పంచాయతీ అధ్యక్షులు సేవ సంబంధాలు చేపట్టిన గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ జి. జగన్నాథ నాయుడు ప్రకటించారు. శ్రీ పి. రామనారాయణ ఎందన సమర్పణ చేశారు.

'విచిత్ర దీవి' ప్రభువు హత్య

మద్రాసు, మే 16: పులిలివారంలో జరిగిన మొన్నటి కొట్లాటలో ఒక వ్యక్తి మరణించాడు. అయిదుగురికి తీవ్రంగా గాయాలయ్యాయి. పులిలివారం గ్రామం ఇక్కడికి 28 కిలోమీటర్ల దూరంలో చెంగల్‌పట్టు జిల్లాలో వున్నది.

మరణించిన వ్యక్తి పరశురామ్ ప్రభు అని, అతని వయస్సు 52 సంవత్సరాలని చెంగల్పట్టు పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి. దొడ్డరాజు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

మరణించిన వ్యక్తి 'విచిత్ర ద్వీపానికి రాజు' నని చెప్పుకుంటూ వుండే వాడట. బకింగ్‌హామ్ కాలువ పక్కన ప్రాంతంలో వున్న చిన్న ద్వీపాన్ని ఈ వ్యక్తి సొంతం చేసుకొన్నాడని పోలీసుల కథనం.

అసెంబ్లీలో కొన్ని కరపత్రాలు స్పీకర్ మీదకు విసిరిన కారణంగా పరశురామ్ ప్రభు ఇంతకుముందు అరెస్టు అయ్యాడు. ఈ సంఘటన మద్రాసులో ఏప్రిల్ 19న జరిగింది. అతనికి 15 రోజులు కైదుశిక్ష కూడా విధించారు.

పరశురామ్ ప్రభు శవాన్ని పోస్టుమార్టంకు పంపించారని, ఈ సందర్భంగా 30 మంది మీద కేసులు రిజిస్టరు చేశారని వార్తలవల్ల తెలుస్తున్నది.

5 వ వారం
ప్రసన్న లక్ష్మీ పిక్చర్స్
కొత్త కాపురం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: వి. చంద్రశేఖర రెడ్డి
సంగీతం: పి. ఆదినారాయణరావు
పాటలతో... కడుపుబ్బిన సన్నివేశాలతో అన్నితరగతి ఆనందపరుచు చిత్రం!
మైసూరులో అన్ని సౌకర్యాలతో నిండిన డిజిటల్ కంప్యూటర్స్

థియేటర్లలో రిజర్వేషను సౌకర్యాలు యింకా విస్తరించాలి. రైలు పట్టాల మధ్యగా ప్రజలు దాటకుండ, లెవెల్ క్రాసింగు వంతెనలు చివరవరకు విస్తరించాలి.

మండలుల సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఈ నిడు శ్రీ పి. చంద్రలరావు ఎన్నికైనారు. ఈ పదవికి ఒక ఆంధ్రుడు ఎన్నిక కావటం ఇదే మొదటిసారి. శ్రీ చెంత్సలరావు స్వస్థలం రాజమండ్రి (ఆం. ఎ. ప్ర.)

మంత్రి పునర్వ్యవస్థీకరణ ... గనుల కార్మిక సంక్షేమనిధి సలహా సంఘం తొలి సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ ప్రామాణిక నిర్మాణ వ్యయంలో 75 శాతం కాని నిజంగా నిర్మాణానికి ఎంత ఖర్చయిందీ అందులో 75 శాతం కాని రెండిటిలో ఏది తక్కువైతే అది సబ్సిడీగా ఇవ్వబడుతుందని, అంటే సబ్సిడీ ఇంటికి సుమారు రు. 5000ం లెక్కన పడుతుందని, ఇంతవరకు ఇచ్చిన సబ్సిడీ రు. 1600 మాత్రమేనని చెప్పారు.

ఈ పథకంలో తీసుకువచ్చిన మరోమార్పు ఏమిటంటే సబ్సిడీ మొత్తంలో 20 శాతం అడ్వాన్సుగా చెల్లించబడుతుంది. తదుపరి వాయిదాల చెల్లింపు సరళం చేయబడింది.

హౌసింగ్‌బోర్డు, సలహా సంఘం చేసిన సిఫార్సు ప్రాతిపదికపై కొత్త పథకం రూపొందించబడిందని మంత్రి తెలియజేశారు.

అక్కౌంటెన్సీ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, మే 16: ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలల్లో జరిగిన అక్కౌంటెన్సీ పరీక్షలలో ఈ దిగువ నంబర్లవారు ఉత్తీర్ణులైనారు.

లో యర్ గ్రేడ్

మొదటితరగతి:— ఎవరూ పాస్‌కాలేదు.

రెండవ తరగతి:—

మహబూబ్‌నగర్: 23411, 428.

వనపర్తి: 23467 మాత్రమే.

నల్గొండ: ఎవరూ పాస్‌కాలేదు.

నంబర్లు: 30171, 76, 78, 79

అత్యధిక కలెక్షన్లతో రోజురోజుకూ ప్రేక్షకుల మన్ననల పొందుతున్న మృదు మధుర రంగుల చిత్రం!
3 వ వారం
ఏ.వి.యం. రిలీజ్ సమర్పించు
మారుతి ప్రొడక్షన్స్
బాబు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం వి. రాఘవేంద్రరావు బి.ఎ.
నిర్మాత ఏ. యస్. కుమార్ బి.ఎ.
మాటలు పాటలు: ఆచార్య ఆత్రేయ
సంగీతం: చక్రవర్తి
ఫోటో: కె.ఎస్. ప్రకాష్
ఎడిటింగ్: మోహన్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones: 36992, 35367.